స్థాపితము 1926 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 73 : : హైదరాబాద్, మంగళవారం 21 - 3 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101367

కేంద్ర ప్రభుత్వ రుణాలు, చెల్లిస్తున్న వడ్డీ

కొత్త ఢిల్లీ, మార్చి 20

భారత ప్రభుత్వం చేసిన రుణం ఈ 4971 కోట్లని ఇందులో విదేశాలనుండి తీసుకున్న రుణాలు రు 528 కోట్ల మేరకు ఉంటాయని కేంద్ర ఆర్థికమంత్రి మురార్జీదేశాయి నేడు లోకసభలో శ్రీరఘునాథ్ సింగ్ వేసిన ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

విదేశీ రుణాలపై ఈసడు రు. 20 కోట్లు వడ్డీగా విదేశీ మారక రూపంలో చెల్లించాము. 1959-60లో ప్రభుత్వ రుణాలపై చెల్లించిన మొత్తం వడ్డీ రు. 129 కోట్లు, 1960-61 లో రు. 143 కోట్లు.

భూదానంక్రింద 44 లక్షల ఎకరాల సేకరణ

న్యూఇండోర్, మార్చి 20

దేశంలోని వివిధభాగాలనుండి 44 లక్షల ఎకరాలు భూదానయజ్ఞ మంద్వారా సేకరింపబడినదని ఇందులో దానాపు 12 లక్షల ఎకరాలు మాత్రం పంచబడినదని అఖిలభారత సర్వసేవా సంఘ అధ్యక్షులు శ్రీ వల్లభస్వామి తెలిపారు.

భూదానపు భూముల పంపకానికై కార్యకర్తల కొరత ఉన్నదన్నారు వీరు. ఈఇబ్బందిని పరిష్కరించే నిమిత్తం ఆచార్యవినోభాభావే భూదానతలే భూములులేనివారికి తమ భూముల పంచవచ్చునని సలహా ఇచ్చారన్నారు. భూదానంక్రింద సేకరింపబడిన 44 లక్షల ఎకరాలలో 21 లక్షల ఎకరాలు ఒక్క బీహార్‌లోనే సేకరింపబడిందట.

వైద్య కళాశాలల్లో మహిళలకై 30 శాతం రిజర్వేషన్

తమశాఖలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని ఆరోగ్యమంత్రి ప్రకటన

వైద్య ఆరోగ్య శాఖ పద్దులకు రాష్ట్రశాసనసభ ఆమోదం

హైద్రాబాద్, మార్చి 20

మన రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ప్రస్తుతం మహిళలకై రిజర్వు చేయబడుతున్న స్థానాలు 20 శాతమని వీనిని 30 శాతానికి పెంచబడగలవని ఆరోగ్య వైద్యశాఖా మాత్యులు శ్రీ పి. వి. జి. రాజు తెలిపారు.

నేడు శాసనసభలో తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తమ శాఖ ఈ విషయమై ఆలోచిస్తున్నదని ఐతే తుది నిర్ణయం తీసుకొనేది ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

లేడీ డాక్టర్ల కొరత దృష్ట్యా ఎక్కువ మంది మహిళలకు వైద్యవిద్యను అభ్యసించే అవకాశాన్ని ఇవ్వాలని మహిళలు ప్రథమశ్రేణి వైద్యులుగా రాణించగలరని ఈ అంశాన్ని మనం ఎంత త్వరగా గ్రహిస్తే మనకూ దేశానికి అంత త్వరగా శుభం చేకూర గలదన్నారు.

శాసన సభ వీరి సమాధానం తర్వాత వైద ప్రజారోగ్య శాఖ పద్దుల ఆమోదించినది.

వైద్యకళాశాలలో హరిజనులు ఇతర వెనుకబడిన తరగతులకు సీట్లు రిజర్వు చేయబడిన విషయాన్ని శ్రీ రాజు ప్రస్తావించారు. ఈరిజర్వేషన్‌ల వల్ల హరిజనులు ఇతర వెనుకబడిన వర్గాలవారేకాక సమాజంగూడా లాభపడాలన్నారు. రిజర్వేషన్‌ల ఇవ్వడంలో వైద్యప్రమాణాలు దిగజారిపోకుండా చూచుకోవాలని ఐదు సంవత్సరాల ఎం.బి.బి.ఎస్. కోర్సును పూర్తిచేసుకోవడానికి కొందరువిద్యార్థులు 7నుండి 14 సంవత్సరాల కాలాన్ని తీసుకున్నారనిఅన్నారు. హరిజనులు ఇతర వెనుకబడిన వర్గాలలో క్రైస్తవులు లేక ఇస్లాం మతంలో చేరినవారిని తీసుకోవాలని ఐతే ఈ విషయంగూడా ప్రభుత్వమే నిర్ణయించవలసిఉన్నదన్నారువీరు. ఎం.బి.బి.ఎస్. మెడిసిన్‌కోర్సులో వైద్యచరిత్రక్రింద ఆప్షనల్ సబ్జెక్టులుగా ఆయుర్వేదయూనానీల చేర్పాలని రాష్ట్రప్రభుత్వం సెంట్రల్ హెల్త్ కౌన్సిల్‌కు సిఫారసుచేసిందని ఈవిధానాల ప్రోత్సహించడానికై వీనిని ఆప్షనల్స్‌గా తీసుకొనే విద్యార్థులకు నెలసరి రు. 50 స్టయిపెండ్ ఇవ్వబడాలన్నారు.

పెక్కు ఇబ్బందులు ఉన్నప్పటికి తమ శాఖలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని సమర్థత ఉన్నతస్థాయి పరిపోషణకు కృషిజరుగుతున్నదని కొంత అభివృద్ధి సాధింప బడినదని తమ శాఖలలోని అవినీతికి పాల్పడేవారు అసమర్థులపై వెంటనే ఎప్పటికప్పుడు చర్య తీసుకుంటున్నటుల ఆరోగ్య మంత్రి తెలిపారు. కృష్ణాజిల్లాలోని పోలియో వ్యాధిని గూర్చి భారతప్రభుత్వ ఆరోగ్యశాఖ డిప్యూటి డైరెక్టర్ జనరల్ త్వరలో అక్కడికి వస్తున్నారని ప్రభుత్వం ఈ వ్యాధి నివారణకు సాయశక్తులా కృషిచేస్తున్న దన్నారు. నిజాం ట్రస్టు నిధి వారు గవరంలో ఆర్థోపెడిక్ ఆస్పత్రి స్థాపనకు రు. 80 లక్షల విరాళాన్ని ఇవ్వడాన్ని ప్రశంసించారు.

వొకరు ద్వేషభావాలను పెంచుకొనక దుర్నడతల కతీతులైవుండి, ఆదర్శవంతులుగా తమ వృత్తిని నిర్వహించాలి" అని నేడు సాయంత్రం ఆంధ్ర విద్యాలయ (చిక్కడపల్లి)వార్షికోత్సవంలో బహుమతి ప్రదానంచేస్తూ మాజీ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు హితవు చెప్పారు.

ఉపాధ్యాయుల, విద్యార్థుల సహకారంపై సంస్థ యొక్క గౌరవం ఆధారపడి యుంటుంది. సంస్థ గౌరవమును కాపాడుట అందరి బాధ్యత.

ప్రయివేటు పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలతో పోల్చిచూచిన కడుమెరుగుగా వుంటాయని, 8 సంవత్సరాల క్రితమే స్థాపింపబడినా ఆంధ్ర విద్యాలయం యిప్పుడు 800 విద్యార్థులను కలిగియుండుట మంచి భవిష్యత్తు కలిగి యుండనుటకు ఒక నిదర్శనమని ఆయన అన్నారు.

చిక్కడపల్లిలో ఆంధ్ర విద్యాలయ శాఖ 1955లో స్థాపింపబడి క్రమేణా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం దాదాపు 800 విద్యార్థులను కలిగి యున్నదని, స్థాపింపబడినప్పుడు ప్రాథమిక పాఠశాలే అయినా యీ 6 సంవత్సరాలలో ఉన్నత పాఠశాల స్థాయినందు కొగలిగిందని, గత సంవత్సరము హెచ్. ఎస్. సి. పరీక్షకు పంపబడిన విద్యార్థులలో 80 శాతం ఉత్తీర్ణులైనారని, యీ సంవత్సరము హెచ్. ఎస్. సి. పరీక్షకు 85 గురిని పంపుచున్నామని, అందు అధిక విద్యార్థులుత్తీర్ణులు కాగలరని ఆశవుందని అంతకుముందు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. రాజమల్లారెడ్డి పాఠశాల వార్షిక నివేదికలో వెల్లడించారు.

ఇంత అభివృద్ధి దశలోనున్నా పాఠశాల ఆర్థికంగా చాల యిబ్బందులకు గురిఅగుచున్నదని, స్వంత భవనము లేనందున అద్దె భవనంలోనడుపబడుచున్నదని. పాలక వర్గము ఆర్థికంగా యెంతో ఆదుకున్నా తల్లిదండ్రులు పాఠశాల స్వంత భవనమునకై తగు సహాయం చేయాలని శ్రీ రాజ మల్లారెడ్డి కోరారు.

తర్వాత సాంస్కృతిక, క్రీడా పోటీలందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచబడినవి. ఈ సంవత్సరమునకు పాఠశాల ఛాంపియన్‌గా మాస్టర్ రంజిత్‌సింగ్ (9వ తరగతి) ఉత్తమ లిటరరీ విద్యార్థిగా కుమారి జి. వి. శామేశ్వరి (9వ తరగతి) గౌరవింపబడినారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే విశోద కార్యక్రమం నిర్వహింప బడింది.

(మా. వి.)

అ. భా. వా. ప. సంపాదకులకాన్ఫరెన్స్

ప్రధాన కార్యదర్శిగా శ్రీ రణ్‌వీర్ సింగ్ ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 20

అఖిల భారత వార్తా పత్రికల సంపాదకుల కాన్ఫరెన్స్ స్థాయీ సంఘం నేడు సమావేశమై 1961-62 కొరకు శ్రీ రణ్‌వీర్ సింగ్‌ను ప్రధాన కార్యదర్శిగా, శ్రీ కె. వి. దత్తాను గౌరవనీయ కోశాధికారిగా ఎన్నుకుంది. సమావేశమునకు కలకత్తా జనసేవక్ సంపాదకులు శ్రీ సి. కె. భట్టాచార్య అధ్యక్షత వహించారు.

కొన్ని వార్తా పత్రికలకు ప్రకటనలిచ్చుటలో ప్రభుత్వ పక్షపాత వైఖరి విషయమై చేయబడిన ఆరోపణలను పరిశీలించి ప్రకటనలు వాణిజ్య దృష్టితో యివ్వాలని అఖిల భారత సంపాదకుల కాన్ఫరెన్స్ పునరుద్ఘాటించింది.

అండమాన్‌లో చమురుకై అన్వేషణ

ఇంతవరకు ఆశాజనకమైన ఫలితాలు కల్గినట్లు కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 20

అండమాన్ దీవులందు చమురు అన్వేషణకై చేసిన పరిశోధనలవల్ల ఆశాజనకమైన ఫలితాలు కలిగాయని నేడు లోకసభలో కేంద్ర గనులు, చమురు మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా తెలిపారు.

శ్రీ తంగమణి ప్రశ్నకు సమాధానమిస్తూ అండమాన్ మధ్యభాగంలో సాగించిన భూతత్వ పరిశోధనలవల్ల కొన్ని చమురు భాగాలు తేలాయని, ఆ విషయంలో ఇంకా పరిశోధించాల్సి వుందని, అచట పరిశోధనలు పరిపూర్తి కాగానే యితరభాగాలలో కూడ అన్వేషణ ప్రారంభించబడుతుందని మంత్రి చెప్పారు.

ఈదుల్ ఫితర్ సందర్భంగా ఈనెల 19న హైద్రాబాద్‌లో ఈద్‌గావద సామూహిక ప్రార్థనలు జరిగాయి.



నల్లగొండజిల్లా మట్టంపల్లి వివేకవర్ధనిహైస్కూల్ వార్షికోత్సవాలకు ఈనెల 19వతేదీన రాష్ట్రసమాచార మంత్రి అధ్యక్షతవహించారు.

అడవులసంరక్షణ, అటవీ సంపదల వినియోగం

శాసనసభలో అటవీశాఖపద్దుల ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 20

అడవులరక్షణ వానిఅభివృద్ధికి కృషిచేయడమేకాక అటవీసంపదనుగూడా సరియైనవిధంగావినియోగించుకొనడం రాష్ట్రప్రభుత్వ విధానమై ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

అటవీశాఖపద్దులను రు.12921800 మేరకు ప్రతిపాదిస్తూ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి అడవులు మన జాతీయసంపదఅని ఆంధ్రప్రదేశ్ లాంటి వ్యవసాయ ప్రధానరాష్ట్రంలో వీనిని శాస్త్రీయంగా నిర్వహించడంఅత్యంత ఆవశ్యకమని అన్నారు.

జాగీర్దారీలు జమీందారీల రద్దు పంచాయత్‌రాజ్ స్థాపనతో అడవుల పరిరక్షణ హానిని అభివృద్ధిపరచే బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపై పడిందని ఇందుకై ప్రత్యేక ఉద్యోగబృందాలు నియోగించబడివనన్నారు ముఖ్యమంత్రి. ప్రభుత్వ అటవీశాఖకై లేబుల్స్, విద్యుచ్ఛక్తి పోస్టులు అండ్ టెలిగ్రాఫ్స్‌శాఖల కలప డిమాండ్లనే కాక వెదురుకర్ర విషయమై ఆంధ్ర పేపర్ మిల్స్‌డిమాండును పూర్తిచేయవలసి వస్తున్నదని, గోదావరి ఎగువ ప్రాంతం, కర్నూలులోని నంద్యాల డివిజన్, వరంగల్ జిల్లాలోని ఆడవుల నుండి కలపను అటవీశాఖ అమ్ముంచడంలోను ఇక్కడి అడవులఅభివృద్ధి వరచడంలోను ఎక్కువ శ్రద్ధ తీసుకొనబడుతున్నదని గోదావరి దిగువప్రాంతం అడవులనుండి వెదురుకర్ర రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్‌మిల్సుకు సరఫరా చేయబడుతున్నదని ముఖ్యమంత్రితెలిపారు.

అటవీశాఖ పరంగా అమలు పరచబడిన స్కీములవల్ల ప్రభుత్వానికి ఆదనముగా రు. 15 లక్షల వార్షిక ఆదాయం వచ్చింది 1961-62లో అడవులపై రు. 2.85 కోట్ల ఆదాయం ఉండగలదని అంచనాపడుచున్నది. ఈ శాఖపై వ్యయం రు 1 41 కోట్లు 1960-61 లో రు. 2 87 కోట్ల రాబడివచ్చింది.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో గిరిజనులు అడవులనరకి వేయడం 400 ఎకరాలలోకాఫీతోటల పెంపకం స్కీము రు. 8లక్షల వ్యయంతో వారికి జీవనవృత్తి కల్పించడానికై 1960-61 లో అమలు పరచబడిందని ముఖ్యమంత్రి తెలిపారు.

విశాఖపట్నం జిల్లాలో నూరు ఎకరాలలో కాఫీతోటల పెంపకానికై రు. 2 లక్షలతో మరో స్కీము చేపట్టుటకు మంజూరి ఇవ్వబడింది.

కర్నూలు జిల్లా నల్లమలై అడవులలోని చెంచులు శ్రీవారికొండ దీవిలోని కోయలు కోయదొరలు గోండులు యానాదీల సంక్షేమానికై వివిధ స్కీములు అమలు పరచబడుతున్నవని, చెంచులకు ఇతరగిరిజనులకు వైద్య విద్యాసౌకర్యాలు కల్పించబడుతున్నవని వ్యవసాయ పరికరాలు ఎద్దులకొనుక్కోడానికి ఋణాలుఇవ్వబడుతున్నవని తెలిపారు ముఖ్యమంత్రి.

మీర్ ఆలమ్ చెర్వు వద్ద రు. 45 లక్షల ఖర్చుతో ఆధునిక పద్ధతులపై అంతు ప్రదర్శనశాల ఏర్పరచబడుతున్నదని రాజమండ్రిలో ఒక కలప పరిశ్రమల కర్మాగారం ఏర్పరచబడుతున్నదని మాచించారు. మూడవ పథకాలలో అడవుల అభివృద్ధికై ప్రత్యేకించబడిన మొత్తం రు 160 లక్షలు ఈ కాలంలో 11500 ఎకరాలలో చేకుచెట్లు వేయబడగలవు. మరో 19750 ఎకరాలలో ఇతర వృక్షముల చెట్లు వేయబడుతాయి. 1961-62 లో 28 వందల ఎకరాలలో చేకుచెట్లను 17 వందల ఎకరాలలో ఇతర రకాల చెట్లను వేయుటకు ఉద్దేశింపబడినది.

మామగారి కుటుంబంపై అల్లుని అఘాయిత్యం

ఇద్దరివధ: నలుగురికి తీవ్రమయిన గాయాలు

కలకత్తా, మార్చి 20

నిన్న ఉత్తర కలకత్తా ఎంటల్లీ ప్రాంతంలో ఒకచెనిట, మూగఅల్లుడు తన మామగారి కుటుంబ సభ్యులనందరిని ఒక గొడ్డలితో వధించుటకు యత్నించిన ఫలితంగా ఒకచిన్నబాలికకి మాసాల పసిబాల మరణించారు. మరో నలుగురికి తీవ్రమయిన గాయాలు తగినవి. ఈ నలుగురిలో ముగ్గురు విషమ పరిస్థితిలో నున్నారు. ఈ దుస్సంఘటన కారణాలను గూర్చి పోలీస్ అన్వేషించుచున్నది. గాయపడిన నలుగురిలో హంతకుని భార్య, మరదలు, అత్తమామలు కలరు.

కాంగో సమితిసేనకు 1000 మంది సిలోన్ సైనికులు

న్యూయార్క్, మార్చి 20

కాంగోనందలి అంతర్జాతీయసమితి సేనకై దాదాపు800 లేక 1000మంది సైనికుల సంపుటకు సిలోన్ ప్రభుత్వం నిర్ణయించినదని నిన్న ఇచట రాయబారవర్గాల ద్వారా తెలిసింది.

మురాదాబాద్‌లో కర్ఫ్యూ

ఇరువురి మృతి: 25 గురి నిర్బంధం

మురాదాబాద్, మార్చి 20

మురాదాబాద్ టౌన్‌లో విప్లవాత్మకచర్యలు చెలరేగినందున నిన్న ముదాదాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ కర్ఫ్యూ విధించారు. ఇరువురువ్యక్తులు నిన్నటి అల్లరులందు పొడిచి చంపబడ్డారు. నిన్న విధించబడిన కర్ఫ్యూ అల్లరులు పూర్తిగా తగ్గిశాంతినెలకొనువరకు అమలులో వుంటుందని మేజిస్ట్రేట్ తెలిపారు. 25 గురు వ్యక్తులు యీసందర్భమున నిర్బంధంలోకి తీసుకోబడ్డారు.

మొదటి ప్రతి బ్లాకుకు ఒక ఆరోగ్య కేంద్రం

ఆ తర్వాతే రెండవ కేంద్రం స్థాపించాలని ప్రభుత్వ విధాన మున్నట్లు మంత్రి వెల్లడి

హైద్రాబాదు, మార్చి 20

ప్రతి బ్లాకులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెలకొల్పువరకు ఏ బ్లాకులో కూడ రెండవ ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పకూడదను విధానాన్ని ప్రభుత్వం కలిగియున్నదని నేడు శాసనసభా ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పార్థసారథి ప్రశ్నకు ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెలిపారు.

శ్రీ ఎం. రాజారామ్ అడిగినప్రశ్నకు ఉపముఖ్యమంత్రి స్థానే కుటీర పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సమాధానమిస్తూ బంజరు భూముల కేటాయింపు 31 మే వరకు పూర్తిచేయునట్లు ప్రభుత్వము కలెక్టర్లకు ఉత్తర్వులిచ్చిందని, తెలిపారు ఈ సందర్భమున ఏజన్సీ ప్రాంతాల్లో కేటాయించినప్పుడు కొండజాతి వారల భద్రతలను దృష్టియందుంచుకోబడునని ఆయన చెప్పారు,

రాజకీయ బాధితులను గురించి శ్రీ ఎమ్. బాగారెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి తాలూకావారి దరఖాస్తు వివరాలు తెలుపుతూ గాయిరాన్, పాలంబోక్ భూములు దొరకని పక్షములో రక్షిత అడవులుగాని లేక కంచె భూములుగాని పంపిణి చేయుటకై ఏలాంటి ప్రతిపాదనలు లేవన్నారు.

సైకిల్ పరిశ్రమ మరియు జనపనార మిల్లులు స్థాపించుటకై ప్రభుత్వమే చేని ఏర్పాట్లు చేయుచున్నదా అనీ శ్రీ గున్నయ్య ప్రశ్నించగా ముఖ్యమంత్రి "లేదు" అని సమాధానమిచ్చారు.

మూసీప్రాజక్టు క్రింద 5975 ఎకరాల సాగు

మూసీ ప్రాజెక్టు క్రింద 5975 ఎకరాల భూమి 1959-60లో సాగులోకి తేబడిందని శ్రీ విశ్వేశ్వరరావుకు పబ్లిక్ వర్క్స్‌మంత్రి తెలిపారు.

1960-61లో రోడ్డు రవాణా కార్పొరేషన్ 500 బస్సులను ఖరీదు చేయ సంకల్పించిందని, అందు 5 కరీంనగర్ డిపోకు ప్రత్యేకించు ప్రతిపాదన వుందని శ్రీ జె. చొక్కారావు కు రవాణామంత్రి శ్రీ పట్టాభి చెప్పారు.

సెప్టెంబర్ 30, 1960 న విజయవాడలో ప్రారంభించిన ఇనిస్టిట్యూటుతోసహా ప్రస్తుతము రాష్ట్రములో 5 సహకార ఇనిస్టిటూట్స్ వున్నాయని మంత్రి శ్రీ కల్లూరి శ్రీ కాళి రెడ్డికి సమాధానమిచ్చారు.

మంజీరా నదిపై లిఫ్టు పథకం

మంజీరానదిపై పంపాడ్ గ్రామ సమీపాన లిఫ్టు నీటిపారుదల పథకముకై ప్రభుత్వం సర్వే చేయించిందని, దేవునూరు ప్రాజెక్టువలన యీప్రాంతమునకు దెబ్బ యుండని అనుమానమున్నందున పథకం లాభసాటిదైనా అపుడు చేపట్టబడలేదని, ఛకుర్తి, హుసేన్ సాగర్, ఫల్కి ఖంజమ్ బ్యూర్, ఎటికపల్లి గ్రామాలందు ప్రాథమిక సర్వేలు జరుపబడినవని, జన్వాడలో అట్టిసర్వే చేయబడలేదని శ్రీ కాగారెడ్డికి ప్రణాళికా మంత్రి తెలిపారు.

ఉపాధ్యాయులు సచ్ఛీలత కలిగి యుండాలి

ఆంధ్ర విద్యాలయ వార్షికోత్సవంలో శ్రీ జె. వి. హితవు

హైద్రాబాద్, మార్చి 20

"ఏ ఒక ఉపాధ్యాయునిపై విద్యాలయం ఆధారపడి యుండదు. దాని గౌరవ ప్రపత్తులు పెరగాలంటే ఉపాధ్యాయులందరు సచ్ఛీలురై సహకారంతో పనిచేయాలి. విద్యార్థులు చాలా వరకు ఉపాధ్యాయుల నమకరిస్తారు. కనుక భావిపౌరులను తీర్చుదిద్దునట్టి ఉపాధ్యాయులు ఒకరితో వొకరు ద్వేషభావాలను పెంచుకొనక దుర్నడతల కతీతులైవుండి, ఆదర్శవంతులుగా తమ వృత్తిని నిర్వహించాలి" అని నేడు సాయంత్రం ఆంధ్ర విద్యాలయ (చిక్కడపల్లి)వార్షికోత్సవంలో బహుమతి ప్రదానంచేస్తూ మాజీ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు హితవు చెప్పారు.

ఉపాధ్యాయుల, విద్యార్థుల సహకారంపై సంస్థ యొక్క గౌరవం ఆధారపడి యుంటుంది. సంస్థ గౌరవమును కాపాడుట అందరి బాధ్యత.

ప్రయివేటు పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలతో పోల్చిచూచిన కడుమెరుగుగా వుంటాయని, 8 సంవత్సరాల క్రితమే స్థాపింపబడినా ఆంధ్ర విద్యాలయం యిప్పుడు 800 విద్యార్థులను కలిగియుండుట మంచి భవిష్యత్తు కలిగి యుండనుటకు ఒక నిదర్శనమని ఆయన అన్నారు.

చిక్కడపల్లిలో ఆంధ్ర విద్యాలయ శాఖ 1955లో స్థాపింపబడి క్రమేణా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం దాదాపు 800 విద్యార్థులను కలిగి యున్నదని, స్థాపింపబడినప్పుడు ప్రాథమిక పాఠశాలే అయినా యీ 6 సంవత్సరాలలో ఉన్నత పాఠశాల స్థాయినందు కొగలిగిందని, గత సంవత్సరము హెచ్. ఎస్. సి. పరీక్షకు పంపబడిన విద్యార్థులలో 80 శాతం ఉత్తీర్ణులైనారని, యీ సంవత్సరము హెచ్. ఎస్. సి. పరీక్షకు 85 గురిని పంపుచున్నామని, అందు అధిక విద్యార్థులుత్తీర్ణులు కాగలరని ఆశవుందని అంతకుముందు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. రాజమల్లారెడ్డి పాఠశాల వార్షిక నివేదికలో వెల్లడించారు.

ఇంత అభివృద్ధి దశలోనున్నా పాఠశాల ఆర్థికంగా చాల యిబ్బందులకు గురిఅగుచున్నదని, స్వంత భవనము లేనందున అద్దె భవనంలోనడుపబడుచున్నదని. పాలక వర్గము ఆర్థికంగా యెంతో ఆదుకున్నా తల్లిదండ్రులు పాఠశాల స్వంత భవనమునకై తగు సహాయం చేయాలని శ్రీ రాజ మల్లారెడ్డి కోరారు.

తర్వాత సాంస్కృతిక, క్రీడా పోటీలందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచబడినవి. ఈ సంవత్సరమునకు పాఠశాల ఛాంపియన్‌గా మాస్టర్ రంజిత్‌సింగ్ (9వ తరగతి) ఉత్తమ లిటరరీ విద్యార్థిగా కుమారి జి. వి. శామేశ్వరి (9వ తరగతి) గౌరవింపబడినారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే విశోద కార్యక్రమం నిర్వహింప బడింది.

(మా. వి.)

చాలీచాలని వైద్యసౌకర్యాలు ఆస్పత్రుల్లోకాన్పించేపక్షపాతం

వైద్యఆరోగ్యశాఖ పద్దుల చర్చసందర్భంగా సభ్యుల విమర్శ

హైద్రాబాదు, మార్చి 20

ప్రజలకు చాలినంతగా వైద్యసదుపాయాలను కల్పించలేకపోవడం, ప్రభుత్వ వైద్యాలయాల్లో చికిత్సజరిపే విషయములో వివక్షత చూపించడాన్ని రాష్ట్రశాసనసభ సభ్యులు నేడు తీవ్రంగా విమర్శించారు ఆరోగ్య మంత్రి శ్రీపి.వి.జి. రాజు వైద్యఆరోగ్యశాఖల పద్దుక్రింద సమర్పించిన డిమాండులపై జరిగిన చర్చలోనేడు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.వి.యల్. నారాయణ మాట్లాడుతూ డాక్టర్ల కొరత దృష్ట్యా ఇండ్లవద్ద క్షయరోగ నివారణకు విస్తృత పథకాన్ని అమలుపరచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ప్రారంభించాలి. నర్సులు, వార్డుబాయ్‌లు మొదలైన తక్కువశ్రేణి వైద్యసిబ్బందికి ఎక్కువ జీతాలు నివ్వాలని ఆయన కోరారు.

లక్షకంటె ఎక్కువ జనాభావున్న తాలూకాలలోని వైద్యాలయాల్లో చాలినన్ని పడకలు లేవని ఈవైద్యాలయాల్లో గూడా శస్త్ర చికిత్స సదుపాయాలను కల్పించాలని శ్రీ యస్. సి. శేషాద్రి విజ్ఞప్తిచేశారు.

శ్రీ యల్. లక్ష్మణ్ దాస్ వైద్యశాఖకు ఎక్కువమొత్తాలను కేటాయించాలని, అంటువ్యాధులతో బాధపడుతున్న బిచ్చగాళ్లకోసం భిక్షుకగృహాలను ఏర్పరచాలనిఅన్నారు. శ్రీకాకుళంజిల్లాలో కుష్ఠువ్యాధిని అరికట్టాలని యస్. రాములు కోరారు. ప్రభుత్వం ఆయుర్వేద వైద్యానికి ఎక్కువప్రచారం లభించేలా చూడాలని శ్రీ జియ్యర్ దాస్ అభ్యర్థించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభుత్వ వైద్యాలయాల్లో ధనవంతులకు మాత్రమే తగినసదుపాయాలను కల్పిస్తున్నారని ఆరోపించారు. అల్లోపతి వైద్యవిధానానికి ఎక్కువనిధులను కేటాయించాలని. వైద్యశాఖలో అవినీతిని సమూలంగా పెరికివెయ్యాలని ఆయనకోరారు.

వైద్యవిద్యలో తక్కువకాలపు కోర్సులను ప్రవేశపెట్టాలని డా॥ అచ్యుతరామయ్య సూచించారు.

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాలయాల్లో పీదరోగులను సరిగా చూడ్డంలేదని విమర్శించారు. వరంగల్లు వైద్యవిద్యాసంఘం అధ్వర్యంలో నడుస్తున్న వైద్య కళాశాల పూర్తిగా అధికారుల చేతుల్లోవుందని, వీరు ధనాన్ని దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలున్నాయని, ఈ విషయమై ప్రభుత్వం దర్యాప్తు చెయ్యాలని ఆయనకోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కొందరు వైద్యులకు జీతాలు సకాలంలో ముట్టడంలేదని శ్రీ యం. కోటిరెడ్డి తెలియజేశారు.

ప్రభుత్వ వైద్యాలయాల్లో, ముఖ్యంగా క్షయనిరోధక కేంద్రాల్లో ఆవినీతి పెచ్చు పెరిగిపోతున్నదని వీటిలోనికి పేద ప్రజలకు ప్రవేశం దొరకడం దుర్లభంగా వున్నదని సి. నాగేశ్వరరావు విమర్శించారు. ప్రస్తుతం పనిచేస్తున్న వైద్యాలయాల్లో పని శీఘ్రంగా జరిగిపోవడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. కృష్ణాజిల్లాలో ఉధృతంగా వున్న "పోలియో" వ్యాధిని అరికట్టడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలన్నిటిని తీసుకోనందుకు శ్రీ కాశాని వెంకటరత్నం ప్రభుత్వాన్ని నిరసించారు. ప్రభుత్వం ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించి ఈవ్యాధిని నిరోధించడానికి తగినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ బద్దంఎల్లారెడ్డి చర్చనుముగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యుల అసమర్థతను ప్రస్తావించి పాఠశాల వైద్య కళాశాలలో కొద్దికాలం శిక్షణనివ్వాలన్నారు. వైద్యాలయాలన్నింటిలోను తగినంత మంది వైద్యులు లభ్యమయ్యేవరకు యం. బి. బి. ఎస్. కోర్సును 5 ఏళ్ళనుండి 3ఏళ్ళకు తగ్గించాలని ఆయన సూచించారు. తాలూకా వైద్యాలయాల్లోని పడకల సంఖ్యను 30 కి పెంచాలని జిల్లా కొక తయనిరోధక కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని కూడా ఆయన సూచించారు.

అడవులు-మత్స్య పరిశ్రమశాఖల పద్దులు

హైద్రాబాదు, మార్చి 20

అడవులు, మత్స్య పరిశ్రమ పశుసంవర్ధనశాఖడిమాండ్లు రాష్ట్ర శాసనసభ ఈసాయంత్రం ఆమోదించినది.

వీనిపై ప్రతిపాదింపబడిన కోత ప్రతిపాదనలన్నీ త్రోసివేయబడినవి

శ్రీ నెహ్రూతో అయూబ్ చర్చలు

కరాచీలో పాక్ అధ్యక్షుని వివరణ

కరాచి, మార్చి 20

నిన్న ఇక్కడికి లండన్ నుండి తిరిగి వచ్చిన పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ తాము కామన్ వెల్త్ ప్రధానుల సమావేశం సందర్భంగా ప్రధాని నెహ్రూతో కాశ్మీర్ సమస్య తూర్పు పాకిస్తాన్‌లోని గంగానదీజలం పంపకం గూర్చి సంప్రదించామని తెలిపారు. ప్రధాని నెహ్రూ తాము తెలిపిన అంశాల శ్రద్ధగా విన్నారని ఐతే తమ అభిప్రాయాన్ని తెలుపలేదని వీరు అన్నారు.

సిలోన్‌లో శాసనోల్లంఘన ఉద్యమం

కొలంబో, మార్చి 20

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే లండన్ నుండి తిరిగి వచ్చేవరకు తమ పార్టీ తలపెట్టిన శాసనోల్లంఘన ఉద్యమాన్ని వాయిదా వేయుటకు సిలోన్ ఫెడరల్ పార్టీ హైకమాండ్ నిర్ణయించింది.

సిలోన్‌లోని తమిళ ప్రజల భాషా హక్కులపై ఈ పార్టీ ఉత్తర మరియు యర్పు రాష్ట్రాలలో ఈ పార్టీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని తలపెట్టింది.

మాచ్‌ఖండ్‌లో జరిగిన బోటుప్రమాదం

ఏ ఒక్కరి పొరపాటువల్ల జరుగలేదని ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాద్, మార్చి 20

ఒరిస్సా రాష్ట్రంసరిహద్దున విశాఖపట్టణంజిల్లాలో గతనెల 10వతేదీన జరిగిన బోటుప్రమాదం సహజకారణాలవల్లనే జరిగిందని దీనికి ఎవరిని బాధ్యులుగా నిర్ణయించ వీలులేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనసభలోప్రకటించారు.

శ్రీ వి. రాజగోపాలనాయుడు (స్వ) ఈసంఘటనను సభద

పూజ్యశ్రీపరకాలస్వామి

నగరమునకు ఆగమనం

హైద్రాబాద్, మార్చి 21

పూజ్యశ్రీ బ్రహ్మతంత్ర పరకాల స్వామి (శ్రీ మైసూర్ రాజాగారి కులగురువు) ఉత్తరభారతదేశ యాత్రకై బదరీవాధ్ వెళ్ళుతూ మొన్న సాయంకాలం 6 గంటలకు హైద్రాబాద్ విచ్చేశారు. నిన్న జేగం బజార్ రాజా మోతిలాల్ బాగ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షముగా వారికి గొప్ప సన్మానం జరిగింది. శ్రీ అనంతరామన్ ఐ. సి. యస్. (రెవెన్యూ బోర్డు రెండో మెంబర్) యండోమెంటు డైరెక్టర్ శ్రీ త్రియంబక్ లాల్, శ్రీ గోవర్ధన్ పిటి (స్వాగత సమితి అధ్యక్షులు) హైకోర్టు జడ్జి శ్రీనివాసాచారి స్వాగత సభలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షముగా శ్రీ వీరరాఘవాచారిగారు స్వాగతోపన్యాసము చేశారు. శ్రీ గోవర్ధన్ లాల్ పిటిజీ స్వాగతోపన్యాసము చేశారు. ప్రముఖ వీధులగుండా ఊరేగింపు జరిగింది. నేడు 29 మార్చి 61 వరకు నారాయణగూడలో ఉన్న శ్రీరామ నారాయణ బాగ్ లో స్వాములవారు బస చేస్తారు. శ్రీ స్వామిగారి అభిగమన ఆరాధన ఉదయము 7 నుండి 8-30 వరకు, ఇజ్యా ఆరాధన - ప్రసాదం ఉదయము 10 నుండి 12-30 వరకు, స్వామిగారి దర్శనము మరియు ఉపదేశం సాయంకాలం 6 నుండి 8 వరకు, ఆరాధన సాయంకాలం 6-30 నుండి 10 వరకు నిత్య కార్యక్రమము ఏర్పాటు చేయబడింది. (స్వ. వి.)

విజయవాడలో ఆయుర్వేద ఫార్మసీల సంఘం వార్షిక సమావేశము

విజయవాడ, మార్చి 20

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద ఫార్మసీల సంఘ సర్వసభ్య సమావేశము మార్చి 26 న మధ్యాహ్నం 4 గంటల నుండి విజయవాడ గవర్నరుపేటలోని మా సౌర్వాస్మృతం డిపోయందు జరుగును.

ఈ సమావేశంలో ఇంతవరకు సంఘ పక్షమున జరిగిన విషయముల సమీక్షించి, ఆసవారిష్టములను కేంద్ర ప్రభుత్వం ఎం.అండ్.టి పి. ఆక్టులో చేర్చిన విషయమును గురించిచర్చించి, సంఘ పక్షమున చేయవలసిన కార్యక్రమమును నిర్ణయించి, సంఘ నియమములగు అంగీకరించి, సంఘమును రిజిష్టరు చేయించుటనుగూర్చి ఆవశ్యకములను యితర విషయములను గూర్చి చర్చించి నిర్ణయము చేయబడునని, కనుక యీ సమావేశములో ఫార్మసీల వారందరు పాల్గొనాలని శ్రీ విష్ణువర్ధనరావు ఒక విజ్ఞప్తి చేశారు.

తినడానికి భయపడద్దు

హ్యూలెట్స్

మిక్శ్చర్

భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3



IWT CIH-1127

నేటి రాత్రి

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి

ఉషా పరిణయం

రాయల్

హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

రాజేశ్వర్

సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

మార్కండేయ- వరంగల్

— న్యూఇండియా విడుదల.

(Trupix)

స్లవ సం॥ చైత్ర శు॥ పంచమి
సా. 5-12 కృత్తిక రా. 10-15
ఉ.వ. 9-54 మొ; 11-33 వరకు
(శాలివాహన శకము: 30-12-1882)
21-3-1961 మంగళవారము

> "తినుఁడు తినకుఁ డొండే మైనను జేయుడు వీని నేల నా ముందటికిం గొని వచ్చి తిరని పలికిన దనుజులు పురి వెడలఁ దెచ్చి త ద్గాత్రంబున్."
>
> — భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

21 మార్చి 1961

మంగళ వారము

ఇండియా - పాకిస్థాన్ సంబంధాలు

కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశములో పాల్గొనుటకు లండన్‌నగరము వెళ్ళిన భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ మరియు పాకిస్థాన్ అధ్యక్షులు మిస్టర్ అయూబ్ ఖాన్ అక్కడి భారత హైకమీషనర్ కార్యాలయమున కలుసుకొని, రెండుదేశాలమధ్య సంబంధాలను గూర్చి సంప్రదించినట్లు వార్తలు తెలుపు చున్నవి. ఈ సంప్రదింపుల ఫలితముగా పాకిస్థాన్ అధ్యక్షులు మిస్టర్ అయూబ్ ఖాన్ భారతదేశానికి రాగలరనియు, అప్పుడు ఉభయ దేశాల నాయకులమధ్య సుదీర్ఘమైన సంప్రదింపులు జరుగగలవనియు తెలియు చున్నది. ఇండియా-పాకిస్థాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు సర్వదా వాంఛనీయములను సత్యము నిర్వివాదాస్పదమైనది, భారతదేశము మొదటినుండియు యిటువంటి అభిప్రాయమునే కలిగియున్నది. ఎటువంటి పరిస్థితులలోను ఉభయ దేశాల మధ్య యుద్ధము జరుగగూడదను ఒడంబడికను గావించు కొనవలెనని భారతదేశము అనేక పర్యాయములు ప్రతిపాదించియుండెను. కాని పాకిస్థాన్ యీ ప్రతిపాదనను ఆమోదించియుండలేదు.

పాకిస్థాన్‌లో ప్రస్తుత ప్రభుత్వము అవతరించిన తరువాత ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు కొంత అభివృద్ధి చెందిన మాట వాస్తవమే. కాని యీసంబంధాలు యింకను ఉండవలసినంత తృప్తికరముగా లేవని ఒప్పుకొనక తప్పదు. ఇటీవలనే రెండు ముఖ్యమైన సంఘటనలు జరిగినవి. ఇందులో మొదటిది కాలువనీటి ఒప్పందము. ఈ ఒప్పందము ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యమున జరిగినది. రెండవది బెరుబారి ప్రాంతాలకు సంబంధించిన సరిహద్దు సర్దుబాటు ఒప్పందము. ఈ రెండు ఒప్పందాలను గావించుకొనుటలో భారతదేశము మిక్కిలి ఉదారముగా వ్యవహరించినది. తనకు కొంత నష్టము కలిగినప్పటికిని ఓర్చుకొని భారతదేశము యీ ఒడంబడికలకు అంగీకరించినది. ఈ సత్యమును పాకిస్థాన్ గమనించ వలసి యుండును. ఈఒడంబడికల తరువాత ఉభయదేశాల మైత్రి యెన్నియో రెట్లు అభివృద్ధి చెందవలసియుండెను. కాని యిందుకువిరుద్ధముగా పాకిస్థాన్ అధ్యక్షులు గావించిన ప్రకటనలు మిక్కిలి సంతాపకరములైయున్నవి. భారత దేశమును గూర్చియ, భారత ప్రధానిని గూర్చియు మిస్టర్ అయూబ్ ఖాన్ వెల్లడిచేసిన అభిప్రాయాలు సుహృద్భావమునకు యోగ్యత మాత్రము అనుగుణముగా లేవు. కరాచిలో ఇండియా రాయబారి కార్యాలయము మీద జరిగిన దాడి పాకిస్థాన్‌లోని దుష్టశక్తుల విజృంభణకు నిదర్శనమైయున్నది. భారత దేశము మాత్రము సర్వదా నిగ్రహముతో వ్యవహరించినది. పాకిస్థాన్ విధానములో సుహృద్భావమునకు అనుగుణమైన పరివర్తన రావలసి యుండును.

ఈమధ్య పాకిస్థాన్ అధినేతలు చైనా ప్రభుత్వముతో భారత దేశానికి వ్యతిరేకముగాను, భారత ప్రయోజనములకు హానికరముగాను వ్యవహరించుటకు నిశ్చయించుకొన్నట్లు తెలియుచున్నది. ఇది మిక్కిలి శోచనీయము. చైనాతో సంప్రదింపుల నెపముతో భారత దేశమును బెదిరించు మనస్తత్వము యిందులో వెల్లడియగుచున్నది. ఇటువంటి బెదిరింపులకు భారత దేశము యెంతమాత్రము భయపడజాలదని పాకిస్థాన్ గ్రహించవలసియుండును. ఈవిధానము స్నేహ సంబంధాల అభివృద్ధికి అనుగుణమైనదికాదని పాకిస్థాన్ గుర్తించవలసి యుండును. చిత్తశుద్ధితో, సుహృద్భావముతో పాకిస్థాన్ వ్యవహరించినచో సమస్యలు పరిష్కారము కాగలవు. కాని బెదిరింపులతో, ఆర్భాటాలతో సమస్యలు పరిష్కారము కాజాలవు.

ఇండియా-పాకిస్థాన్ మధ్యము ఖ్యమైన సమస్య కాశ్మీరు ఒక్కటే. ఈ విషయములో పాకిస్థాన్ అనుసరించిన విధానము యెంతమాత్రము సమంజసముగా లేదు. కాశ్మీరు రాజు భారత యూనియన్‌లో ప్రవేశించినాడు. తరువాత యీప్రవేశానికి కాశ్మీరు ప్రజలు యెన్నుకొనిన రాజ్యాంగపరిషత్తు యేకగ్రీవమైన ఆమోదము ప్రకటించినది. కాశ్మీరులో దురాక్రమణ జరిపినది పాకిస్థాన్. పాకిస్థాన్ సైన్యమునకు కాశ్మీరులో నిలుచుటకు యేవిధమైన అధికారము లేదు. అందుచేత పాకిస్థాన్ సైన్యాలు కాశ్మీరునుండి నిష్క్రమించవలెనని ఐక్యరాజ్యసమితి సూచించినది. కాని యీ సూచనను పాకిస్థాన్ అమలు జేయలేదు. కావున మొట్టమొదలు పాకిస్థాన్ కాశ్మీరు నుండి తన దురాక్రమణను ఉపసంహరించుకొన వలసి యుండును. శ్రీ నెహ్రూ లండనులో పత్రికా విలేఖరులతో మాట్లాడుచు యీ విషయమును స్పష్టముగా తెలియజేసినారు.

కివూ రాష్ట్రంలో కొండతెగలచే నూతన బెడద

లియోపోల్డువిల్లే, మార్చి 20

విల్లమ్ములనుధరించిన వందలకొలది కొండతెగల వారివల్ల కివూరాష్ట్రమందలి యూరోపియన్‌లకు నూతన బెడద వచ్చిపడిందని మొన్న అంతర్జాతీయ సమితి ప్రకటించింది.

తమకు తాము ఒక మత వర్గానికి చెందినవారుగా ప్రకటించు కుంటూ యూరోపియనులందరినీ వధిస్తామని అంటూ వారు తిరుగుచున్నారని, కాని ఇంతవరకు హింసాత్మక చర్య జరిగినట్లు తమకు వార్త అందలేదని, కొండజాతులవారంతా కాసాంగో పై తమ పూర్తిదృష్టి కేంద్రీకరించారని, వారివల్ల కాంగో పౌరులు కూడ భయాందోళనలు కలిగియున్నారని ఆ ప్రకటనలో పేర్కొనైనది.

మద్యనిషేధ తాటిబెల్లం పరిశ్రమాభివృద్ధిమండలి

హైద్రాబాదు, మార్చి 20

పై సమావేశము నల్గొండ జిల్లా సర్వేలు గ్రామ సర్వోదయ ఆశ్రమములో యీ నెల 12,13 తేదీలలో శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన జరిగింది మద్యనిషేధ మరియు తాటిబెల్లం పరిశ్రమ అభివృద్ధి మండలి సమావేశమై యీ దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించింది.

1. శ్రీ గోవిందవల్లభ పంతు మరియు శ్రీ కోటం రాజు రామారావుగార్ల నిర్యాణమువల్ల దేశానికి తీరని నష్టము కలిగినది పంత్‌జీ ప్రతిభ, దేశభక్తి అద్వితీయములైనవి. వారి ఆత్మలకు శాంతి కలుగుటకు ఈశ్వరుని మండలి ప్రార్థించుచున్నది.

2. 1961 సం॥ లో కూడ రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణములో మద్య నిషేధము ప్రవేశపెట్టు తలంపు కనపరచక పోవుట విచారకరము. తెలంగాణ కాంగ్రెసు శాసన సభ్యులు 50 మంది మద్యనిషేధమునకు తమ అభిమతమును కూడ వెల్లడించిరి. వెనకటి హైద్రాబాదు రాజ్యము నుండి విడిపోయిన మహారాష్ట్ర కర్ణాటక జిల్లాలలో మద్యనిషేధము ప్రవేశపెట్టి 2 సంవత్సరములు అగుచున్నవి తెలంగాణములో జాతిపిత గాంధీజీ జన్మదినమందు కూడ మద్యనిషేధము చేయుటకు వెనుకంజ చేయగల ప్రవృత్తి రాష్ట్రప్రభుత్వమునకు కలగటము అత్యంత శోచనీయము. ఈ నీతి అసహ్యకరమని ప్రజలు తమస్థానిక సంస్థల ద్వారా సంఘటిత రూపములో ఈ మహోత్కృష్ట కార్యాన్ని సాధించుటకు పూనుకోవాలని మండలి కోరుచున్నది.

మద్యవ్యాపారము సాగేవరకు గీత పనివారలు సాంఘికంగా, నైతికంగా అభివృద్ధి చెందజాలరు. చేనేత పారిశ్రామికులువలె గీత పారిశ్రామికుల ఆర్థికాభివృద్ధికి తగిన సహాయము చేయడము అవసరం కాబట్టి మద్యనిషేధ ప్రచారమునకు, తాటి పంచదార పరిశ్రమను ప్రోత్సహించి గీత పారిశ్రామికులకు తగిన సహాయము చేయుటకు శక్తివంచనలేకుండ ప్రయత్నము జరుపబడునని ఈ వికాస మండలి హామీనిచ్చుచున్నది.

రాష్ట్ర ప్రభుత్వము మద్యనిషేధము విషయములో తమ నీతిని నిర్ధారించుకొని గ్రామ పంచాయతీలు, బ్లాకు సమితుల ద్వారా ప్రదేశమందంతటను మద్యనిషేధమును అమలు పరచుటకు త్వరలో పూనుకోగలదని ఈ మండలి విశ్వసించుచున్నది.

3. కార్యకర్తల శిక్షణ శిబిరంలో సభ్యులు చేసిన పెక్కు సూచనలను మండలి ఏక గ్రీవంగా ఆమోదించినది.

నవ్యాంధ్ర కళా కేంద్ర వార్షికోత్సవం

సికింద్రాబాద్, మార్చి 20

నవ్యాంధ్ర కళా కేంద్రం (సికాఫల మండి-సికింద్రాబాదు) ప్రథమ వార్షికోత్సవం ఉగాది సాయంత్రం (17-3-61) 7 గంటకు గౌ॥ శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (పబ్లిక్ వర్క్స్ మంత్రి) అధ్యక్షతను జరుపబడింది.

సంస్థ ప్రధాన కార్యదర్శి, శ్రీ యం.వి.యన్. చలపతిరావు మంత్రి వర్యులకు, సభికులకు స్వాగతము పలికి సంస్థ వార్షిక నివేదికనుచదివిరి.

మంత్రి శ్రీ అల్లూరి తమ అధ్యక్షోపన్యాసమిస్తూ విజ్ఞాన యుతమైన ఆంధ్ర జాతి పర్వదినం ఉగాది అన్నారు. అటువంటి పర్వదినాన ఆంధ్రప్రజలు రాజకీయంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా పురోగమించాలని తమ శుభాకాంక్షలను తెలిపారు సంస్థ పురోభివృద్ధిగావాలని ఆశీర్వదించారు.

తదనంతరం, డా॥ దివాకర్ల వెంకటావధానిగారు తెలుగు భాష ప్రాశస్త్యము గురించి ఉపన్యసించిరి శ్రీయుతులు, ఉత్పల (తెలుగు పండితులు) జి. యస్. నారాయణ, ఎం ఎల్.ఏ ఉపన్యసించారు.

సంస్థ సభ్యులచే వైజ్ఞానిక కార్యక్రమాలు జరుపబడ్డాయి.

వార్షికోత్సవం విజయవంతం కావాలని డాక్టర్, సర్వేపల్లి రాధాకృష్ణ, డాక్టర్ వి. గోపాల రెడ్డి, శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ శ్రీ వి.వి. గిరి, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ బూర్గుల రామకృష్ణరావు, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగార్లు తమ శుభాకాంక్షలు పంపారు.

ప్రధాన కార్యదర్శి వందన సమర్పణతో నాటి కార్యక్రమములు దయవంతముగా ముగిసెను.

ఐ. యన్. టి. యు. సి. వార్షిక సర్వసభ్య

హైద్రాబాదు, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. వార్షిక సర్వసభ్య సమావేశము ఎప్రిల్ 1, 2 తేదీలందు గుంటూరు జిల్లా చీరాల బూరిపేటలో జరుగును ఐ. ఎన్. టి. యు. సి. నిర్వాహణ కార్యదర్శి శ్రీ మనోహర్ మహాశయుడు కూడ యీ సర్వసభ్యులో పాల్గొంటారని తెలియుచున్నది.

వరిగుంటపాడునాన్ బ్లాకు పంచాయతి అధ్యక్షుల సమావేశము

నెల్లూరు, మార్చి 20

జామాబందీత ప్రాంతాల సహాయపథకాల క్రింద నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రాంతాలకన్న, వరిగుంటపాడునాన్ బ్లాకు ప్రాంతానికే ఎక్కువధనం (80,000 రూ.) కేటాయించినట్లు జిల్లా కలెక్టరు శ్రీ జి వి రామకృష్ణ ఐ. ఎ. యస్. గారు యీ నెల తేది 10 న నర్రవాడలో జరిగిన వరిగుంటపాడు ప్రాంత పంచాయతి అధ్యక్షుల సమావేశములో తెలిపారు.

సమితి పర్వడటానికి ఎంతోముందుగానే ఆ ప్రాంతపు అధ్యక్షులు సమావేశమయి తమ సమస్యలను చర్చించుకొని పరిష్కరించేందుకుపూనుకోవడం వారి వుత్సాహానికి సూచనయని యిది అభినందనీయమయినవిషయమని వారా సమావేశములో అన్నారు.

జిల్లా పరిషత్ సభ్యుడు శ్రీ ధనెంకుల నరసింహం కలెక్టరుకు స్వాగతము చెప్పారు. సమావేశానికి జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునము కూడా హాజరయ్యారు. శ్రీ జి.వి. రామకృష్ణగారుస్వాతంత్ర్యానంతరము జరుగుతున్న అభివృద్ధి కృషిని వివరిస్తూ యిది ఎంతో గొప్ప కార్యమని చేయవలసింది ఎంతో వుండడముచేత గత పది సంవత్సరాల కృషి వల్ల, విద్య, ఆరోగ్యం, మొదలయిన రంగాలలో యింకా అవసరాలు పూర్తిగా తీరిపోలేదని అన్నారు. మనదేశపు జనాభాలో అధిక భాగం గ్రామాలలో వున్నదని, గ్రామాలు అన్ని యూనెకబడే యున్నవని చెబుతూ హరుసహకార సంఘటితకృషి లేనిది వీటిని అభివృద్ధిచేయడం సాధ్యంకాదన్నారు పంచాయతి రాజ్యం స్థాపించడంలో ఉద్దేశ్యం దేశాభివృద్ధిలో ప్రజలు పుత్సాహానికి, శక్తికి తగు స్థానము కల్పించడమేనన్నారు. యీ అభివృద్ధి పథకాన్ని అమలు చేసుకోవాలన్నా ప్రజల సహాయం అత్యవసరమని, పంచాయతి అధ్యక్షులు ఆసహాయాన్ని సమకూర్చేందుకు కృషి చేయాలని శ్రీ జి. వి. రామకృష్ణగారన్నారు.

తరువాత శ్రీ పి. మల్లికార్జునము మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపట్ల జిల్లా కలెక్టరు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని; యీ ప్రాంతాలకు అధికాభివృద్ధి అవకాశాలను సమకూర్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.

జిల్లా పరిషత్తులో వరిగుంట పాడు ప్రతినిధి శ్రీ ధనెంకుల నరసింహము తమ ఉపన్యాసములో వెనుకబడిన ప్రాంతాలకు తగువైనకేటాయింపులు జరుగుటలేదని విమర్శించారు.

(మా. వి:)

లావోస్ సమస్యా పరిష్కారం

14 రాజ్యాల సమావేశమే మార్గాంతరం

న్యూఢిల్లీ, మార్చి 20

లావోస్ సమస్యా పరిష్కారమునకు 14 రాజ్యాలను సమావేశపరచుటే మార్గాంతరమని నేడిచట లావోస్ మాజీ ప్రధాని యువరాజు సౌవన్నాఫామా ప్రకటించారు.

భారత, కెనడా, పోలండ్ దేశాలతో కూడిన అంతర్జాతీయ అదుపు సంఘం శీఘ్ర చర్యగా న్యూఢిల్లీలో సమావేశమై 14 రాజ్యాల సమావేశం జరుగువరకు లావోస్‌లో సైనికపోరాటాన్నరికట్టుటకు ఆదేశించాలని, జెనీవా అగ్రరాజ్య సమావేశము వల్ల లాభం లేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం యేర్పాటు చేయబడిన అంతర్జాతీయ అదుపు సంఘం ఆమోదయోగ్యంకాకుంటే 14 రాజ్యాలసమావేశం తన సభ్యులనుండి ఒక తటస్థ సంఘాన్ని యేర్పాటు చేయవచ్చని, తద్వారా సమావేశ తీర్మానాలను అమలు పరచవచ్చని సౌవన్నాఫామా విలేఖరుల గోష్ఠిలో సూచించారు ఆ తటస్థ సంఘమే లావోస్‌లో సాధారణ ఎన్నికల పర్యవేక్షణ బాధ్యత కూడ వహిస్తుందన్నారు యువరాజు.

ప్రస్తుతం కాంబోడియాలో ప్రవాసంలో నున్న యువరాజు సౌవన్నాఫామా విలేఖరులతో ముచ్చటిస్తూ "లావోస్ ప్రభుత్వపు న్యాయమయిన రాజ్యాధినేతను నేనే. ఇంతవరకు నేను రాజీనామాసమర్పించలేదు" అన్నారు.

జనరల్ ఫామినో సౌవన్ ప్రభుత్వంతో యెందుకు చేరలేదని ప్రశ్నించగా అదితిరుగుబాటుదారుల ప్రభుత్వమని. అలాచేసిన లావోస్ కే ద్రోహం చేసినట్లు అవుతుందని. 99 శాతము ప్రజలు తననే సమర్థిస్తున్నానని యువరాజు చెప్పారు.

పంత్ మృతికి సంతాపం

మార్చి 19 న సాయంత్రం 5 గంటలకు శ్రీ సత్యనారాయణ స్వామి ముదిరాజు మహాసభ తత్వావధానంలో పండిత్ గోవింద్ వల్లభ్ పంత్‌గారి మృతికి సంతాపం తెలుపుటకు మురళీధర్ బాగ్‌లో ఒక సభ ఏర్పాటు చేయబడినది. అందులో పలువురు సభ్యులు పాల్గొని ఆత్మ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించారు.

వర్ధమాన దేశాలకు అభివృద్ధి నిధుల ఆవశ్యకత

అమెరికా అధికార్ల వివరణ

వాషింగ్‌టన్, మార్చి 20

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల అభివృద్ధి నిమిత్తము అవసరమైన మూల ధనాన్ని అర్జంటుగా సేకరించవలసిన అవసరాన్ని అమెరికా విదేశాంగశాఖ అధికార్లిద్దరు సెనెట్ బడ్జెట్ వ్యవహారాల కమిటీ ఎదుట వివరించారు.

విదేశాంగ శాఖలో ఆర్థిక వ్యవహారాల లండన్ సెక్రెటరీ జార్జి డబ్ల్యు. బాల్, అమెరికాప్రభుత్వపు అభివృద్ధి పరపతి నిధి డైరెక్టర్‌గా కొత్తగా నియుక్తులైన ఫ్రాంక్ కాఫిన్ అభివృద్ధి పరపతి నిధి కార్యక్రమాలకు 15 కోట్ల డాలర్ల అదనపు పద్దును ఆమోదించవలసిన అవసరాన్ని వివరిస్తూ వచ్చే జూలైవరకు తమ ప్లానులను వివరించారు. శ్రీ బాల్ శనివారమునాడు బయలుదేరి జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లండ్ దేశాలు వెళ్ళివర్ధమాన దేశాలకు ఉమ్మడిగా మరింత పెచ్చు సహాయముచేసే అవకాశాలను చర్చించబోతున్నట్లు చెప్పారు. వచ్చేవారము లండన్‌లో జరిగే ఒక సమావేశములో ఈ విషయము మీద తుణ్ణంగా చర్చించబోతున్నట్లుఆయన చెప్పారు.

ఇతర దేశాలకు సహాయము చేయటములో అమెరికా సాధ్యమైనచోటెల్లా ప్రయివేటు రంగం ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతున్నదన్నారు టర్కీలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇటీవల జరిగిన ఒక ఒప్పందాన్ని ఇందుకు ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. ఇది మొదట ప్రభుత్వ రంగములో జరగాలను కొన్నారనీ, అయితే ప్రయివేటు పబ్లిక్ రంగాల ఉమ్మడి నిర్మాణముగా ఇప్పుడిది జరుగనున్నదని ఆయన తెలిపారు.

భవిష్యత్తులో ఆదర్శప్రాయముగా ఉండగలదని మేము ఈ ఋణము గురించి భావిస్తున్నాము అని అన్నారాయన.

సాంఘిక అభివృద్ధి ప్రాజెక్టులకు గృహ నిర్మాణాలకు, పునరావాసాలకు, రోడ్లకు, యంత్రాల ఉత్పత్తికి, ఎలక్ట్రిసిటీకి, రైల్వేలకు వీటి అభివృద్ధికై అనేక దేశాలకు పెట్టబడి ధనం అవసరమని కమిటీ వారికి శ్రీ బాల్ చెప్పారు.

గత ఆరు నెలల్లో దక్షిణ అమెరికా దేశాలకు అమెరికా చేస్తానన్న సహాయము, అంతకుముందు మూడు సంవత్సరాలలో జరిగిన మొత్తము కంటె మూడింతలున్నదని ఆయన అన్నారు. ఆసియాలో పెద్ద అవసరాలకు ధన సహాయము అవసరమౌతుందని ఫండు మేనేజరు ఊహిస్తున్నారు. ముఖ్యముగా ఇండియా పాకిస్తానులకు పారిశ్రామిక దేశాలనుంచి అంతర్జాతీయ సంఘాలనుంచి దీర్ఘకాలిక డెవలప్ మెంట్ కార్యక్రమాల ప్రకారము ధన సహాయము అవసరమవుతుంది.

ఆఫ్రికాలో డెవలప్ మెంటు లోన్ ఫండువారు ధన సహాయము చేయవలసిన ప్రతిపాదనలు చాలా ఉన్నాయి. నూతన ఆఫ్రికన్ ప్రభుత్వాలు ఈప్రతిపాదనలలోని కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవని తలపోస్తున్నాయి. ఇవి టెక్నికల్‌గా, ఆర్థికముగా చక్కని ప్రాజెక్టులుగా కనిపిస్తున్నాయి.

ప్రపంచమంతటా పెట్టుబడిని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత గురించి మాట్లాడుతూ డి.ఎల్.ఎఫ్. డైరెక్టరు కాఫిన్, పేద దేశాలకు వాస్తవికమైన పరతులతో ఋణాలు సమకూర్చుటానికి డి.ఎల్.ఎఫ్. ను నిర్వహించటములో అమెరికా విధానాలను అనేక ఇతర దేశాలలో అనుసరిస్తున్నారు అని చెప్పారు.

"అమెరికా ఈ నిధిని ఏర్పాటు చేయటము శాంతి స్థాపన కృషిలో భాగమే" అన్నారాయన. "ఇతర దేశాల సహాయాన్ని ఇతర నిధులను వెనకపడిన దేశాల అభివృద్ధికి సమీకరించటానికి ఈకృషిలో అన్నిసంపన్న దేశాలవారిని భాగస్వాములుగాచేయటానికి డి.ఎల్.ఎఫ్. నాయకత్వము అత్యంతావశ్యకం" అన్నారాయన.

లావోస్‌కి అమెరికా 'ఇవ్వదగిన' సహాయం

కొనసాగిస్తుందని లింకన్ వైట్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 21

అమెరికా రాయల్ లావోస్ ప్రభుత్వానికి "ఇవ్వదగిన, సాధ్యమైన" సైనిక సహాయం చేస్తుంది. అయితే ఇల్లా చేయటంలో కమ్యూనిష్టు రాజ్యాలతో "ఆయుధాల విషయములో పోటీ పడాలని" అమెరికా అనుకోవటం లేదు.

శుక్రవారంనాడు విదేశాంగ శాఖ సమాచారాధికారి లింకన్ వైట్ ఈ విషయం వెల్లడించారు.

"లావోస్ రాజు (సౌవాంగ్ వతానా) ప్రతిపాదించిన తటస్థ రాజ్యాల కమిషన్ ప్రతిపాదన సాధ్యమయినదేనని" అమెరికాభావిస్తున్నది. "దౌత్య సమాలోచనల ద్వారా అవఖలు చేయబడవచ్చు. ఈ చట్టమును అమలు పరచుటకుముందు ఆభూముల హక్కులను అనుభవించిన భూహామందులు హైకోర్టుతీర్పు ప్రకారం పోలీస్ సహాయంతో యీ పనికి పూనుకోగలరను భయంలేకపోలేదు.కోణా

హైకోర్టు తీర్పువల్ల తెలంగాణ మళ్ళీ ఆసామి - పిక్కీచట్టం 1954 క్రిందికి వచ్చినట్లే అవుతుంది. ఆంధ్ర కౌల్దారి చట్టము 1956 ను తెలంగాణాకు వర్తింపచేయుటవల్ల పరిస్థితులు కుదుటబడుట అటుండగా మరి అస్తవ్యస్తంగా తయారు కాగలవు. మన శాసనసభ త్వరలోనే సంస్కరణల బిల్లు నొకదానిని ఆంధ్రప్రదేశ్ కౌల్దారి బిల్లు పేరుతో ప్రస్తుతమున్న కౌల్దారి చట్టం (ఆంధ్ర కౌల్దారి చట్టం 1956) స్థానే తెలంగాణాకాక ఇతర ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలందు అమలు పరచుటకు చేపట్టనున్నది.

మన రాష్ట్ర బాగోగులను హృదయపూర్వకముగా శాంక్షించు వారికి వున్న అనుమానాలు, భయమును నేను వ్యక్తం చేస్తున్నాననుకుంటా. శాసనసభలోని, ప్రభుత్వమందలి నా సహచరులు, ప్రజలు ఈ పరిస్థితులను అర్థంచేసుకొని మార్గాన్వేషణచేసినచో నాకు సంతృప్తి కలుగుతుంది.

భావిలో అమెరికా సహాయం

డెవలప్ మెంటు లోన్ ఫండ్ డైరెక్టర్ చే విధానాల వివరణ

పోర్టులాండ్, మెయిన్, మార్చి 20

ఒక దేశం అభివృద్ధి దాని దీర్ఘకాలిక ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అర్థించడం మీద ఆధారపడిందనీ, వాటికి సహాయం చేసే కార్యక్రమాలను గురించి డెవలప్ మెంటు లోన్ ఫండ్ ఆలోచించవలసిన సమయం వచ్చిందనీ ఈ ఫండు డైరెక్టరు నమ్ముతున్నారు.

డిఎల్.ఎఫ్ డైరెక్టర్ ఫ్రాంక్ ఎం. కాఫిన్ మహిళా వోటర్ల లీగ్‌లో ఉపన్యసిస్తూ, విదేశాలకు సహాయం చేయడంలో అమెరికా నూతన ధోరణి అనుసరిస్తున్నదన్నారు. "ఒక దేశానికి జరిగే సహాయాలన్నీ ఫలప్రదమయే లాగ ఒక మూసలోకి రావాలి" అని చెప్పారు శ్రీ కాఫిన్.

పరిశోధనల ఆవశ్యకత గురించి ఆయన ఇలా అన్నారు:

"ఒక వ్యాపార సంస్థ విజయం పొందాలంటే తగినంత ధనాన్ని పరిశోధనలకు ఎలా వినియోగిస్తుందో, అదే విధంగా మనం ఇచ్చే అప్పులవల్ల ఇతోధిక సత్ఫలితాలు కలగాలంటే అందుకు ముందుగా తగిన వాస్తవ సమాచారాల నన్నింటినీ సేకరించవలసిన అవసరం ఉన్నది."

ఇతర పారిశ్రామిక దేశాల ప్రయత్నాలతో అమెరికన్ ప్రయత్నాలకు సమన్వయం ఉండడం అవసరమని కూడా శ్రీ కాఫిన్ చెప్పారు.

"అమెరికా అనుసరిస్తున్న నూతన ధోరణిలో మరొక లక్షణ మేమిటంటే మన సహాయం పొందుతున్న దేశాలు తమ విద్యా రంగాన్ని, ఆర్థిక ప్లానింగును వాస్తవిక పద్ధతులలో అభివృద్ధి చేసుకోడానికి అవి పన్నుల విధానాలను, భూమివిధానాలను సంస్కరించుకోడానికి మంచి చర్యలు తీసుకోవాలని నొక్కి వక్కాణించడం" అన్నారు. శ్రీ కాఫిన్.

ఆయన ఇంకా అన్నదిది:- చివరి విషయం ఏమిటంటే, ఒక దేశం అభివృద్ధికి దీర్ఘకాలిక కార్యక్రమాలను అనుసరించాలి ఇవి ఫలప్రదం కావాలంటే దీర్ఘకాలికప్రాతిపదికమీదఆర్థిక సహాయం జరగాలి మీరు నిర్దుష్టంగా తయారు చేసుకొన్న ప్లానులతో వచ్చినట్లయితే మేము సాయపడడానికి సిద్ధం.

ఈ ఫిస్కల్ సంవత్సరాంతంలోగా సహాయం పొందాలనే హడావిడి పడకండి. మీరు ఎప్పుడు వచ్చినా పరిమీ కోరికలను యోచించగలం. అని మనం ఇతర దేశాలకు చెప్పగల స్థితిలో ఉండాలి.

"ఇండియా పాకిస్థాన్ వంటి దేశాలలో అభివృద్ధి కార్యక్రమాల రచయితలు బాలా ఉన్నత స్థాయికి వస్తున్నారు.

"ప్రపంచంలో కొత్త దేశాలను కనుగొని, చైతన్యం విలసిల్లి పారిశ్రామిక విప్లవం జరిగిన శతాబ్దాలు ఏ విధంగా శాశ్వతకీ

భారత ప్రభుత్వ చిహ్నం వాడుక

న్యూఢిల్లీ, మార్చి 20

అశోక స్తంభంతో మూడు సింహాలు, ధర్మచక్రం వున్న భారతప్రభుత్వ చిహ్నాన్ని భారత ప్రభుత్వ అధికారం పొందిన ఉద్యోగులు మాత్రమే ఉపయోగించాలని విదేశీయాంగ మంత్రిత్వశాఖ మొక్క ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఆ విధంగా భారత ప్రభుత్వ అధికారం పొందకుండా ప్రభుత్వ చిహ్నాన్ని ఉపయోగించే వ్యక్తులపై 1940వ సంవత్సరపు ట్రేడ్ మార్కుల చట్టం క్రింద, చిహ్నాలూ, పేర్లు, (అక్రమ వాడక నివారణ) చట్టం (1950) క్రింద చర్య తీసుకోబడుతుందని కూడా అందులో వుంది.

రేడియోనాటికపోటీ విజేతలకు బహుమతిప్రదానం

హైద్రాబాద్, మార్చి 20

విద్యార్థులలో కళానైపుణ్యము పెంపొందుటకుతగు ప్రోత్సాహమివ్వాలిన అవశ్యకత యెంతైనా వుందని నిన్న అంతర్విశ్వవిద్యాలయ రేడియో నాటికలపోటీ విజేతలకు బహుమతులు ప్రదానంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

గతసంవత్సరం ఆకాశవాణి నిర్వహించిన రేడియో నాటికలపోటీలో ఉత్తమ తెలుగునాటకంగా "అల్లూరి సీతారామరాజు" ఎన్నుకోబడింది. నాటకరచయితలు శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీ డి. డి. ప్రభాకరరావు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు చెందినవారు.

మొదట శ్రీ దాశరథి సభికులకు ముఖ్యమంత్రికి స్వాగతంచెప్పారు. బహుమతి ప్రదానానంతరం విశోద కార్యక్రమం నిర్వహింపబడింది.

పోచంపల్లిలో షెడ్యూల్డుకులాల వారికి పారిశ్రామిక శిక్షణ

హైద్రాబాద్, మార్చి 20

చర్లపల్లి, పోచంపల్లి గ్రామాలందు షెడ్యూల్డు కులాలవారికి రెండుశిక్షణ పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాల నిర్వహింప బడుచున్నవి. షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులకు నేతచర్మ పరిశ్రమలందు యుచిత శిక్షణ యివ్వబడు చున్నది.

మంగళ, బుధ, గురువారము
ప్రతిరోజు 2-30 లకు
ప్రత్యేక మ్యాటినీ.
జీవితం
(న్యూ ప్రింట్)
తా: వైజయంతిమాల, టి. ఆర్. రామ్‌చంద్రం.
కమల్
రాదర్ ఘాట్, హైద్రాబాద్.
(Nima)

నేటి రాత్రి
ఉదయా స్టూడియోస్ వారి
సీత
(తెలుగు)
(లవకుశ గాథ)
సంగీతం: ఎమ్. రంగారావు.
సాగర్
హైద్రాబాద్
అలంకార్
సికింద్రాబాద్
ఆటలు: 6-0, 9-30 గం॥
మరియు రామా- వరంగల్
(Trupix) —విజయవిడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
పాఫిలిమ్స్ వారి
వీరాధివీరుడు
తా: సావిత్రి, శివాజీగణేశన్, పండరీబాయ్, పద్మిని, ప్రియదర్శిని.
ప్రభాత్ చిత్రా లక్ష్మి
హైద్రాబాద్. సికింద్రాబాద్ వరంగల్
ప్రతిరోజు 2 ఆటలు: 6-30, 9-30.
(KRISHNA) —వాణీ ఫిలిమ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
తన తండ్రి మరణానికి కారణమైన శత్రువును తని ప్రియురాలి తండ్రిగదాయని వదిలివేయడమా లేక శిక్షించడమా?

తల్లిఇచ్చినఆజ్ఞ
కమల్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 6-00 మరియు 9-30.
(Trupix) — నవయుగ విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం, మార్చి 22

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 పి. కుప్పుస్వామి: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 లయవిన్యాసం, 1-50 తె-వా, 2-00 ఫయాజ్ ఖాన్, 2-10 ఉ-గా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 తిరుపతి కాలిఫోర్నియా 7-30 రేడియో వార్తావాహిని 7-40 చిరామ సంగీతం 7-45 చివరి మాట చెప్పలేం: 7-55 డాక్యుమెంటరీ చిత్ర సమీక్ష 8-00 హాస్యకావ్యోత్సవము నాటిక మద్రాస్ నుండి రిలే) 8-30 జేడ్ గది ప్రసంగం 8-45 కె. ఎమ్. జేగ్: తుమ్రీ, దాదా 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయపథకము ప్రసంగము (ఢిల్లీ నుండి రిలే), 9-50 హసన్ మహమ్మద్, 10-00. ఎస్.డబ్ల్యు ధగే: 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

80.96మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 పి. కుప్పుస్వామి: వయొలిన్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 9-15 సంగీత నాటక గీతాలు 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, (హైద్రాబాద్ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము, (హైదరాబాదు నుండి రిలే), 1-30 కె. రాజామణి, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో వార్తావాహిని, (హైద్రాబాదు నుండి రిలే), 7-40 లలిత సంగీతం: ఎమ్. వి. నాగరాజు, 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-30 ఎ. ఐ. ఆర్. వాద్య బృందము, 8-45 సన్నిహిత సంగీతసంప్రదాయాలు 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: ఎమ్. వి. నాగరాజు, 9-30 జాతీయ పథకం, ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే). 9-50 కె. రాజామణి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చిన్నాపురం ఆదివాసికాలనీ

గూడూరు, మార్చి 20

కృష్ణాజిల్లా గూడూరు పంచాయతీ సమితిలోనున్న చిన్నాపురం గ్రామ సమీపమున ఆదివాసి కాలనీకి మొన్న ఉదయం శంకుస్థాపన మహోత్సవము జరిగినది శంకుస్థాపన కృష్ణా జిల్లా కలెక్టరు డాక్టరు రాం. కె. వేపా ఐ.ఎ.ఎస్. గారు వేదోక్తముగా జరిపిరి. ఈ సందర్భమున జరిగిన మహాసభకు గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు బి.ఏ యల్.యల్ బి. గారు అధ్యక్షత వహించిరి. ఈ సభకు అక్కడ నివసించు ఎరుకలు, ఏనాదీలు మాత్రమే కాక చుట్టుపట్లగ్రామాలలోనుండి చాలమంది ప్రజలు విచ్చేసిరి. ఈ ఆదివాసి కాలనీలో 91 ఇండ్లు ఎరుకల, ఏనాది జాతులకు కట్టుటకు ఏర్పాటు చేయబడినది. ప్రభుత్వము వారు ఒక్కొక్క యింటికి రూ. 500 ఇచ్చుచున్నారు. గూడూరు పంచాయతీ సమితి ఆధ్వర్యమున ఈ కాలనీ నిర్మాణము జరుగుచున్నది. ఆదివాసి కాలనీ సంఘమువారు జిల్లాకలెక్టరు గారికి గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులకు స్వాగతపత్రములు సమర్పించిరి. ఈ కాలనీ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచూ కాలనీ వాసులకు ఒక్కొక్కరికి 5 ఎకరములు భూమినిచ్చి సమష్టి వ్యవసాయక్షేత్రం ఏర్పాటు చేయవలసినదిగా కోరిరి. కాలనీలో నివసించు వారికి జీవనోపాధికిగాను గృహపరిశ్రమలను ప్రవేశపెట్టవలసినదిగా అర్థించిరి. సభాధ్యక్షులుపన్యసించుచు ఈ ప్రాంతమంతయు చాల వెనుకబడినదనియు వర్షాకాలమున నీటిలో మునిగియుండునని యు మంచినీరులేక అలమటించు గ్రామములందు గలవనియు గనుక ఈ గ్రామముల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతీసుకొనవలసిన అవసరముకలదని పేర్కొనించిరి. సమితి చేయగలిగినదంతయు చేయుచున్నదనియు ఇంకను చేయగలదనియు వాగ్దానము చేసిరి. జిల్లా కలెక్టరు డాక్టరు వేపాగారు ప్రసంగించుచు కాలనీ అభివృద్ధి కావలెనని ఆశించిరి. ఈ కాలనీకి మరుగుదొడ్ల అభివృద్ధికి కూడ ప్రభుత్వ పక్షమున తాము చేయదగినదంతయు చేసెదనని అభయమిచ్చిరి బందరు రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె.రంగారావు గారు ఉపన్యసించుచు, కాలనీవాసుల ఉత్సాహము నుప్రశంసించిరి. గూడూరు పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులు గారు ఈసందర్భమున మాట్లాడుచూ, ఏనాది ఎరుకలనుజాతులదీనజనులచరిత్రనువివరించుచు వీరికి వుండుటకు ఇల్లుతో బాటు జీవించుటకు గృహపరిశ్రమలు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదనియు నుడివిరి. ఆదర్శవంతమగు సమష్టి వ్యవసాయక్షేత్రము ఏర్పాటు చేయుటకు ఇక్కడ వీలున్నదని తెలిపిరి. శ్రీతోట వెంకటనరసయ్యగారు మాట్లాడుచూ కాలనీ అభివృద్ధికి అందరి సహకారము నర్థించిరి. కాలనీవాసులచే గయోపాఖ్యానములోని ఒకసీను ప్రదర్శింపబడినది. కలెక్టరుగారి సూచనపై ఈకాలనీకి ఈ కాలనీ స్థాపకులగు డాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్య యమ్ యల్ ఏ.గారిపేరన "అచ్యుతరామయ్యనగర్" అని నామకరణము గావించుటకు అంగీకరింపబడెను. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీచిర్రావూరి నాగభూషణాచార్యులుగారు వందనసమర్పణ గావించుచు అన్ని వసతులతో ఈ కాలనీ త్వరలో ఏర్పాటు కాగలదని సమితి పక్షమున హామీ ఇచ్చిరి. అల్పాహారవిందుతో ఈకార్యక్రమము సమాప్తి గావింపబడినది.

టాగోరు ప్రదర్శనం

అమెరికా కాంగ్రెసు లైబ్రరీ ప్లానులు

వాషింగ్‌టన్, మార్చి 20

కవి- వేదాంతి అయిన రవీంద్రనాథ్ టాగూరు రచనల్లో అచ్చు అయిన వాటిలో కొన్నిటిని ఎన్నిక చేసి ఇక్కడ కాంగ్రెసు లైబ్రరీలో రెండు నెలలు ప్రదర్శిస్తారు.

ఇది ఏప్రిల్ 1వ తేదీనుంచి మే 31వ తేదీవరకు జరుగుతుందని, లైబ్రరీ ఓరియంటేలియా డివిజన్ ప్రధానాధికారి డాక్టర్ హోరేస్ ఐ పోల్‌మన్ ప్రకటిస్తూ, ఈ మహాకవి శతవార్షికజయంతి ఉత్సవాల సందర్భంగా ఇది ఏర్పాటుచేయబడుతున్నదన్నారు.

ప్రదర్శనంలో అమెరికాలో అచ్చయినవాటిలో కనిసం20 వాల్యూములు యూరప్‌లోను, ఇండియాలోను అచ్చు అయినవాటిలో మరికొన్ని ఉంటాయనీ, ఆయన బెంగాలీలో రచించిన కొన్ని వాల్యూములు కూడా ఉంటాయనీ పోల్‌మన్ అన్నారు.

టాగూరు రచించిన "తపోవన్" అనే పద్యగ్రంథం శాంతినికేతన్ వ్రాతప్రతిని కూడా ప్రదర్శనంలో పెడతారు.

టాగూరు బెంగాలీలోను, ఇంగ్లీషులోను రచించిన అన్ని పుస్తకాలు కూడా కాంగ్రెసు లైబ్రరీలో శాశ్వతంగా ఉండే గ్రంథాలలో ఉన్నాయని డాక్టర్ పోల్మన్ అన్నారు.

నిజామాబాదు జిల్లా పరిషత్తు

శ్రీమతి ఇందిరాగాంధీచే ఏప్రిల్‌లో శంకుస్థాపన

(మా. వి.)

నిజామాబాద్, మార్చి 20

జిల్లా పరిషత్తు కార్యాలయమునకు కంఠేశ్వరములో ఒక విశాలమయిన భూమి కొనబడినది పరిషత్తు కార్యాలయ భవనం ఆధునిక పద్ధతులతో నిర్మింప బడగలదని ఇందులోఅధికారులకు, గుమాస్తాలకు, ప్యూనులకు, అధ్యక్ష ఉపాధ్యక్షులకు క్వార్టర్స్ కట్టబడునని యిందుకయి మూడు లక్షల రూపాయలు ప్రభుత్వము మంజూరు చేసిందని జిల్లా పరిషత్తు శంకుస్థాపన శ్రీమతి ఇందిరా గాంధీచే జరింపుటకుసన్నాహాలుజరుపుచున్నామని, శ్రీమతి ఇందిరాగాంధికి ప్రతి సమితినుండి రూ 1116 యివ్వటానికి నిర్ణయించ బడిందని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ హన్మంతరెడ్డి మానిలే ఖరికి తెలియజేశారు. శ్రీమతిఇందిరా గాంధి రాక సందర్భంగా భారీఎత్తున ఏర్పాట్లు జరుగుచున్నవి.

మార్చి 15న నిజామాబాదు బహుజార్థ సాధకోన్నత పాఠశాల వార్షికోత్సవము కడు వైభవముగ జరుపబడినది పై సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి గారు అధ్యక్షత వహించిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ సయ్యద్ యాకూబ్ సంవత్సర పాఠశాల నివేదిక చదివిరి. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డిగారు బహుమతులు పంచుతూ "నేటిబాలురే భావిపౌరులని" నేడు మనదేశమునకు సాంకేతిక నిపుణులు కడు అవసరము గానబాలురు తగు శ్రద్ధతో చదువుకొని దేశముగౌరవ తీర్చాలని కోరారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమము నిర్వహింప బడినది.

భారతదేశపు పాటలు

అజర్ బైజాన్ స్వరకారునిచే స్వరకల్పన

బాకూ, మార్చి 20

ప్రఖ్యాత అజర్ బైజాన్ స్వరకారుడు తౌఫిక్ కులియేవ్ భారతీయ జానపద గీతాలకు స్వరకల్పన చేస్తున్నారు.

భారతదేశములో పర్యటించినప్పుడు ఆయన భారతదేశపు జానపద గేయాలను సేకరించి, వాటిని పాడే పద్ధతులను తెలుసుకొన్నారు.

"సారేజహాన్ సే అచ్ఛా హిందుస్థాన్ హమారా", "సూర్యఅస్తహోగయా" మొదలయిన గేయాలకు ఆయన స్వరకల్పన చేశారు.

భారత దేశపు సంగీతానికీ, అజర్ బైజాన్ సంగీతానికీ చాలా సామ్యాలు ఉండటం వల్ల నాపని చాలా తేలికయింది అన్నారు తౌఫిక్ కులియేవ్ ముఖ్యంగా అజర్ బైజాన్ రుగ్మాలు, భారతదేశపు రాగాలు ఒకే విధంగా ఉంటాయి.

రైల్వే సెలక్షన్ బోర్డులో హరిజనునకు స్థానం

హైద్రాబాదు, మార్చి 20

భారతీయ దళిత జాతులీగ్ తెలంగాణ శాఖాధ్యక్షులు శ్రీ కె. హెచ్. కృష్ణమూర్తి మరి 3 గురితో కూడిన ఒక రాయబారవర్గం సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ రఫీహైదరిని గత గురువారం నాడు కలిసి సెలక్షన్ బోర్డులో హరిజనునకు స్థానం కల్పించాలని అభ్యర్థించారు. రైల్వే ఉద్యోగాల నియామకాన్ని యీ సెలక్షన్ బోర్డే చేస్తుంది. అలా చేసిన దళిత జాతుల కివ్వబడిన రక్షణలు క్రమంగా అమలు జరుగగలవని వారభిప్రాయం వెలిబుచ్చారు.

రాయబారవర్గ సభ్యుల వాదనను విని ఆ విషయంలో సానుభూతితో పరిశీలించుటకు శ్రీ రఫీ హైదరి హామీ యిచ్చారట.

నల్లకుంటలో దుర్గంధాన్ని అరికట్టాలి

పౌరులచే-మున్సిపల్ కమిష్నర్‌కు నివేదిక

హైద్రాబాదు, మార్చి 20

స్టార్చ్ ఫ్యాక్టరీ మురుగు నీటినుండి బయలుదేరు దుర్గంధం బస్తీలో ప్రజలకు అనారోగ్య కారిగా వున్నదని, దాని నరికట్టుటకు పురపాలక సంఘం సత్వర చర్యలు తీసుకోవాలని 50 మంది నల్లకుంట పౌరులు హైద్రాబాద్ మున్సిపల్ కమిష్నర్‌కు ఒక నివేదిక సమర్పించారు. ఈ విషయమై యింతకు ముందు కూడ కార్పొరేషన్ అధికారులకు నివేదికలు సమర్పించబడిన విషయం అందరెరిగినదే. మున్సిపల్ అధికారులు బస్తీని పర్యటించినప్పటి విషయములనర్థం చేసుకున్నా యింతవరకు యెట్టిచర్యా తీసుకోలేదు.

శ్రీవెంగమాంబ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

నెల్లూరు, మార్చి 20

స్థానికవాడలోని శ్రీ వెంగమాంబ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం యీ నెల 10వ తేదిన జిల్లాకలెక్టరు శ్రీ వి. వి. రామకృష్ణ, ఐ.ఎ.యస్.గారి అధ్యక్షతన జరిగింది. వరిగుంటపాడు ప్రాంతపు అధ్యక్షులు జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీపి మల్లిఖార్జునం. ఉదయగిరిపంచాయతిసమితి అధ్యక్షుడు శ్రీ టి. వి చలమారెడ్డి ప్రభృతులు యీ ఉత్సవానికి హాజరయ్యారు.

సభికులకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగేశం స్వాగతం చెప్పారు. విద్యార్థి సంఘ కార్యదర్శి సంవత్సరపు సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను వివరిస్తూ నివేదిక చదివారు. సభా ప్రారంభంలో స్వర్గీయ శ్రీగోవిందవల్లభ్‌పంత్ ఆత్మ శాంతికి సభికులు రెండు నిమిషాలు మౌనముగా ప్రార్థించారు

శ్రీ రామకృష్ణ తమ అధ్యక్షోపన్యాసంలో ప్రజాస్వామిక విజయానికి విద్యావ్యాప్తి అత్యంత అవసరమని అన్నారు. భారతదేశంలో నెలకొన్న ప్రజాస్వామిక వ్యవస్థ ప్రపంచంలో కల్లా పెద్దదని, యిక్కడ ఓటు వేసే హక్కు యితర దేశాలల్లో లా కాకుండా అందరికి ఒకేసారి వచ్చినదనిఅన్నారు. ప్రజాస్వామికంలో హక్కుల సంరక్షణ దేశాభివృద్ధి ఈరెండింటి బాధ్యత ప్రతి పౌరునిపైన వుంటుందని ఆ బాధ్యతల నిర్వహణకు విద్య ముఖ్యమని అన్నారు.

ప్రజాస్వామిక వ్యవస్థలోనే ప్రగతి సాధించేందుకు, పంచవర్ష ప్రణాళికల ద్వారా జరుగుతున్నకృషిని వివరిస్తూ శ్రీ రామకృష్ణ మనదేశంలో అభివృద్ధి గతి, ప్రజాస్వామ్యపుబాగోగులు నేటి విద్యార్థులు ముందుముందు తమ విద్యను ఉపయోగించుకునే తీరుపై ఆధారపడి వుంటుందన్నారు. అనతి కాలంలోనే పాఠశాల సాధించిన అభివృద్ధిని వివరిస్తూ శ్రీజి.వి రామకృష్ణ విద్యార్థులు క్రమశిక్షణను కలిగిగట్టుతనాన్ని అలవరచుకోవాలనికోరారు.

శ్రీ ధనెంకుల నరసింహం మాట్లాడుతూ శ్రీ భగవత్కటాక్షంవల్ల పాఠశాల అవాంతరాలను దాటి అభివృద్ధి చెందగలిగినదన్నారు. విద్యార్థులు పురాణ పురుషుల సల్లక్షణాలను అలవరచుకోవాలన్నారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ పి. మల్లిఖార్జునం, వివిధ పోటీలలో బహుమతిపొందిన విద్యార్థి, విద్యార్థినులకు బహుమతులుయిచ్చారు సభానంతరం వినోద కార్యక్రమం జరిగింది.

(మా. వి.)

చండూరులో కవిసన్మానము

చండూరు, మార్చి 20

నల్లగొండ జిల్లా చండూరు గ్రామమునగల కాంస్య వస్తు విక్రయశాలయందు శ్రీ మద్దోజు సత్యనారాయణాచార్యులవారి అధ్యక్షతన శ్రీ కం. చంద్రమౌళి, శ్రీదక్షిణామూర్తి, శ్రీబొజ్జయ్య మున్నగు విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యమున మార్చి 16న రాత్రి 9 గంటలనుండి 11 గంటలవరకు శ్రీ గద్వాల మాజీ ఆస్థాన కవులను, ప్రస్తుత భారత ప్రభుత్వదత్తు గౌరవ భృతి సంగతులను, గజోత్సవ గండపెండేరాది సన్మానితులను, త్రయర్థి కావ్యాది బహుగ్రంథ కర్తలును, పల్నాడు తాలూకా బోదిలవీడు వాస్తవ్యులును అగు బ్రహ్మశ్రీ కవిసింహ పోకూరి కాశీపత్యవధానులవారు చిత్రకవితాప్రసంగం కావించిరి. నాటి సభకు పెక్కురు సాహిత్యప్రియులు విచ్చేసి అవధానులవారి చిత్రకవితా ప్రసంగమున కెంతయో సంతసించి పలుమార్లు కరతాళధ్వనులతో తమ ఆనందమును వెలిబుచ్చిరి. మరు రోజు ఉదయం 7 గంటలనుండి గ్రామమంతటను శ్రీ అవధానులవారిని బ్యాండు మేళములతో పల్లకీఉత్సవము గావించి పురమధ్యమునసభదీర్చి శ్రీఆర్యవైశ్య ముఖ్యునిచే బహూకరింపబడిన నవ్య వస్త్రయుక్తముగా రు. 80 లు సమర్పించి అధ్యక్షులవారు సత్కరించిరి. తదనంతరం శ్రీయుతులు కె. శ్రీనివాసరావుగారును, అధ్యక్షులవారును సత్కార ధన సహాయములో పాల్గొనుటయేగాక అవధానులవారి కవితాశక్తి నెంతయో కొనియాడుచు ఉపన్యసించిరి.

ప్రపంచ బ్యాంకు సాంకేతిక నిపుణుల ప్రతినిధివర్గం

వారణాసి, మార్చి 20

భారతరైల్వేల విధానాన్ని పరిశీలించుటకు ప్రస్తుతము భారతదేశములోనున్న ప్రపంచ బ్యాంక్ సాంకేతిక నిపుణుల ప్రతినిధి వర్గం మొన్న మొగల్ సరాయ్ రైల్వే యార్డును దర్శించారు. ఢిల్లీ నుండి ప్రత్యేక రైలులో యిచటికి వచ్చిన యీ ప్రతినిధివర్గము వెంట రైల్వే ఉన్నతాధికారులుకూడ నున్నారు.

గయకు బయలుదేరుముందు నిన్న వారు సారనాథ్‌నందలి బౌద్ధాలయాన్ని దర్శించారు.

లేఖావళి

కర్నూలు హోటళ్ళలో రేట్లపెంచివేయుటకు ప్రజల ఆందోళన

అయ్యా!

కర్నూలు పట్టణ కాఫీ హోటళ్ళ యజమానులంతా కలిసి మార్చి 15 న సమావేశమై కాఫీ, తేనీరు ఫలాహారముల రేట్లను పెంచి వాటిని తెలియజేయు బోర్డులు హోటళ్ళలో పెట్టుటతో ప్రజలు ఆందోళనపడుచున్నారు

పంటలు సరిగ పండకపోయితులు, కూలీలు, కార్మికులు యిబ్బందులు పడుచున్న పరిస్థితులలో హోటల్ యజమానులు రేట్లు పెంచడము యిటు వ్యాపారస్థులు నిత్యావసర వస్తువుల ధరలు పెంచడము విపరీతముగా యున్నది. ప్రజల నిత్యజీవితావసర వస్తువులధరలన్నియు పెరుగుచుండుట వలన టి, కాఫీలకు, అలవాటుపడిన వీద ప్రజలు కాఫీ త్రాగలేక పోవుచున్నారు. ప్రజాపాలనలో పేదవారు కాఫీ. టి త్రాగుటకు కూడా వీలు లేక పోవడము ప్రజలకు ఆందోళన కలిగించుచున్నది.

పాలు, చక్కెర ధరలు మామూలుగ యున్నప్పటికీ ధరలు పెంచడం న్యాయము కాదని ప్రజలు భావిస్తూ వెంటనే ప్రభుత్వము ధరలను అదుపులో పెట్టి కాఫీ. టి అయినా పేదవారు త్రాగుటకు వీలు గలుగజేయవలయునని ప్రభుత్వమును అభ్యర్థిస్తున్నాము.

ఇట్లు,
కర్నూలు పౌరులు
15-3-61



మెసర్స్ కల్వమార్యవారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 20
(క్వింటల్ ధరలు)

వానకరాంబు	55-00	58-50
గట్కలు	51-00	53-00
పాలకుంకులు	55-50	58-00
24 నంబర్లు	64-00	66-50
బంగారుతీగెలు	66-00	70-50
గుజ్జలు	56 50	58-50
గొల్లెయియ్యం	49-00	51-00
కుసుమబియ్యం	58-00	60-00
దొడ్డబియ్యం	52-00	54-25
కెంబర్లు	56-0	58-50
పాంబర్లు	67-00	70-50
కొత్త పాంబర్లు	62-00	66-00
మాకలు	81-00	42-00
వరంగల్ సాం. పా.	75-00	75-50
బన్సి గోధుమలు	57-00	59-00
కుస్మలు	56-00	57-50
కందులు పెద్దవి	41-00	42-50
కందులు చిన్నవి	87-00	89-00
మినుములు	53-00	54-25
పెసలు	47-00	48-50
బెల్లం కొ.	34-00	40 00
పెసళ్ళు కొ.	55-00	56-00
తెల్ల తొన్నలు	40-00	42-00
తొన్నలు	33-50	35-00
మిరపకాయలు	100-00	135-00
పసుపు	90-00	95-00
ఉల్లిగడ్డ కొ.	18-00	17-00
చింతపండు కొ.	58 00	73-00
నల్ల నువులు	81-50	83-00
తెల్లనువ్వులు	130-00	144-00
సద్దలు	41 50	42-50
పెద్ద కందిపప్పు	56-00	57-00
చిన్న కందిపప్పు	51-00	52-00
పెసరపప్పు	58-00	59-00
పెసరపప్పు	75-00	76-00
మినుపపప్పు	73-00	74-00
అముదాలు	66-00	67-50
లంకపిండి	44-00	45-00
ఇలాతిదాన చిం॥ 15	75-00	89-00
యెర్రనువ్వులు	115-00	120-00
యెర్ర బొబ్బర్లు	51-50	53-00
అల్లం	45-00	6[illegible]-00
యెల్లిగడ్డ	40-00	62-00
పల్కునూనె		227-50
ధనియాలు	88 00	100-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు
సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు
ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్, మార్చి 20

బంగారం	142.00
అశోక్ చిప్పులు	142-25
నవరత్న్	94-50
వెండి 100 తు.	289-50
చిల్లర	2-44

కుమారి సౌదామిని నృత్య ప్రదర్శన

హైద్రాబాద్, మార్చి 20

కుమారి అన్నాప్రగడ సౌదామిని మొన్న రాత్రి రామ్‌కోట్ సరోజినీదేవి హాల్‌లో శాస్త్రీయ భరత నృత్యమును ప్రదర్శించింది. ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సభకధ్యక్షత వహించారు. లలిత కళావిహార్ సహాయార్థం ధర్మాదాయశాఖమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షతన కొందరు కళాప్రియులు యీ ప్రదర్శనను యేర్పాటు చేశారు.

ప్రదర్శనకు ముందు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కుమారి సౌదామినిని కళాభిమానులకు పరిచయము చేశారు. కుమారి సౌదామిని బాల్యం నుండి కళారాధన చేయలేదని ఆమె తండ్రి పట్టుదల వలన కొద్ది వయసు మీరిన తరువాతే నృత్య విద్య నభ్యసించిందని. అయినా ఆమె స్వల్పవ్యవధిలో మంచి నిపుణతను సంపాదించిందని తెలిపారు.

నృత్య ప్రదర్శనానంతరము శ్రీ బ్రహ్మానందరెడ్డి కుమారి సౌదామినిని ఆశీర్వదిస్తూ ఆమె నృత్యం బ్రహ్మానందము కలిగించిందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కుమారి, ఇతర కళాకారులను పుష్పమాలలతో అలంకరించి కుమారిసౌదామిని నృత్యము శ్రీ బ్రహ్మానందరెడ్డికి బ్రహ్మానందము కలిగించినట్లే శ్రీ అల్లూరిని పెళ్లుకించి శ్రీ కల్లూరికి వల్లుమరపించిందని చమత్కరించారు. అట్లే తాను కూడ ఆనందములో తేలియాడానని తెలిపారు ముఖ్యమంత్రి. కుమారి సౌదామిని ముందుముందు గాణించాలని అచటికి విచ్చేసిన శ్రీ పళ్ళంరాజు కూడ దీవించారు. త్వరలోనే కుమారి సౌదామిని భరత నాట్య ప్రదర్శన లిచ్చుటకై అంగ్లదేశమునకు ప్రయాణము తలపెట్టిందని ఆమె పర్యటన విజయవంతముగా ముగిసి ఆమె మిక్కిలి రాణించాలని అగ్ర నాయకులందరు ఆశీర్వదించారు. (ప.వి)

చైనాకు అంతర్జాతీయ సభ్యత్వం

అమెరికా వ్యతిరేకిస్తుందని అధికారుల వెల్లడి

వాషింగ్‌టన్, మార్చి 20

అంతర్జాతీయ సమితిలో చైనా ప్రవేశాన్ని అమెరికా వ్యతిరేకిస్తుందని విదేశీయాంగ శాఖాధికారులు నిన్న యిచట తెలిపారు.

కమ్యూనిస్టు, కోమింటాంగ్ ప్రభుత్వాలకు రెంటికీ సమితిలో సభ్యత్వం కల్పించుటకు అమెరికా ఒక పథకాన్ని రూపొందిస్తున్నదను వార్తను వారు ఖండించారు.

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్

టెండర్ నోటీసు

దిగువ సుచాహరించిన పనులకు సి. పి. డబ్ల్యు. డి, ఎమ్. ఇ ఎస్. రైల్వేలు. లేక స్టేట్ పి డబ్ల్యు. డి లేదా మున్సిపల్ కార్పొరేషన్‌లలో రిజిష్టరయిన లోనపయిడ్ కంట్రాక్టర్లనుండి కోరబడిన డిపాజిట్ పైకముతో సీల్డు టెండర్లు దిగువ పేర్కొనిన పనులకు చేసిన వారికి 12-4-61 సాయం 3-0 గం. లోపు అందునట్లు పంపవలెను.

పని పేరు	అంచనా ఖరీదు రు. న.పై.	డిపాజిట్ పైకం రు. న.పై.	టెండర్ ఫారం ఖరీదు రు.	పని పూర్తి చేయుటకు గడువు
1. ఇంటర్ నల్ పంపు హౌస్ కు విద్యుత్ వచ్చాట్లు.	8 229-20	165/-	2/-	2 మాసములు

(సం) అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

రీజనల్ రిసర్చ్ లేబరేటరీ, హైద్రాబాద్-9.

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

నోటీసు

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ప్రస్తుతపు డైరెక్టర్లు విరమించుటవలన ఏర్పడిన ఖాళీలలో (1) మద్రాసు వాస్తవ్యులు శ్రీ వి. సోమయాజులు మరియు (2) హైద్రాబాద్ వాస్తవ్యులు రాజా రావు రామదేవ్ రావుగార్లను నియమించుటకుగాను ఇద్దరు సభ్యుల నుండి 1961 సం॥ మార్చి 31 వ తేది సా॥ 3-00 గం॥ లకు జరుగగల రాబోవు వార్షిక సర్వసభ్య సమావేశమందు వారి అభిప్రాయమును వెలిబుచ్చుటకు నోటీసులు కంపెనీకి అందచేయబడినవి.

1956 సం॥ కంపెనీల ఆక్టు యొక్క 257(1ఎ) సెక్షన్ ప్రకారమున్నూ మరియు 1960 సం॥ వత్సరపు కంపెనీల అమెండ్ మెంట్ ఆక్టు అనుసరించి ఈ నోటీసు ఇవ్వడమైనది.

హైద్రాబాద్. 20-3-1961. } ఫర్ ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
సం॥ ఎన్. కె, మూర్తి
(కార్యదర్శి)

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

ఎన్. ఎ. టి. వారి

కోట్ల కొలది రూపాయల వ్యయముతో తీయబడిన గొప్ప పౌరాణిక చిత్రం

సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

భారతాధ్యక్షునిచే మెరిట్ సర్టిఫికెట్ పొందిన తెలుగు చలన చిత్రము

21 వ సంయుక్త వారములో ఇంకనూ నడుచుచున్నది.

రహత్ రీగల్ సెలెక్టు
ముషీరాబాద్ ఖైరతాబాద్ బోల్లారం

ఆటలు: 5-45; 9-30. గం॥

(Trupix) —ఈస్ట్ ఇండియా విడుదల.

మార్చి 24 వ తేదీ శుక్రవారం విడుదల

బసంత్‌పిక్చర్స్ అండ్ హోమివాడియా సమర్పించు

మహత్తర మహోజ్వల వర్ణచిత్రం:

జబక్

(పూర్తి పంచరంగుల చిత్రం)

తారాగణం: శ్యామ, మహిపాల్, మన్‌హర్ దేశాయ్, అచలసహదేవ్, సహీర.

(హిందీ ఆట)

అశోక్- హైద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు: 4 ఆటలు: ఉ॥ 11-30, 3-15, 6-30, 9-30 గం॥

(తెలుగు ఆట)

మనోహర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

—డిస్ట్రిబ్యూటర్స్: చిత్రా.

Edited [illegible] Published by N. Narotham Reddy [illegible] Publication Ltd Colonia Printing Press Hyderabad (A. P.)

సిద్దిపేట కోఆపరేటివ్ బ్యాంక్

సిద్దిపేట, మార్చి 20

ఒక ప్రెస్ మీటింగు సంబంధములో జరిగిన సమావేశములో కోఆపరేటివ్ బ్యాంక్ సంగారెడ్డి అధ్యక్షులగు శ్రీ బి. నారసింహారెడ్డి బ్యాంక్ విషయమై మా విలేఖరితో యీ విధంగా తెలిపారు.

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మొదట్లో లేట్ శ్రీ గోవిందనాయక్, మాజీ కలక్టర్ గారు ఫిబ్రవరి 6, 1920 మరియు ఏప్రిల్ 2, 1920 లో ఏర్పరచబడి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ నామముతో రిజిష్టరు చేయబడింది. నెం. (1088) రెండు శాఖలకు సంబంధించినదై చిన్న స్థలములో నిర్మించబడింది. సొసైటీల అభివృద్ధి దృష్ట్యా గుల్బర్గా సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ కూడ యీ బ్యాంకులో కలిసి నందున, క్రమేణ బ్యాంక్ 1922 లో విస్తరీకరించబడింది. కొన్ని సొసైటీలు హైద్రాబాద్ డొమినియన్ బ్యాంక్ (ప్రస్తుత కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్) యీ బ్యాంకులో కలియటము వలన 1928లో కొత్తగా కో. ఆ. సెంట్రల్ బ్యాంక్ మెదక్‌లో ఏర్పరచబడింది. కార్యదృష్ట్యా కొన్ని సొసైటీలు మరియు మనబ్యాంక్ మెదకు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో చేర్చబడింది. 1928 వరకు మెదక్ జిల్లాలో రెండు సెంట్రల్ బ్యాంక్‌లు ఉన్నవి. ఆర్. బి. ఐ. విశాలాబాద్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మన బ్యాంక్ లో 1954 లో లీనీకరించబడింది. రెండు బ్యాంకులు మన జిల్లావి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ సంగారెడ్డి, మరియు మెదక్ బ్యాంక్ కలియకచే "మెదక్ జిల్లా కో. ఆ. బ్యాంక్ హెడ్‌క్వార్టర్ సంగారెడ్డి లో ఏర్పరచబడింది. కొత్త చట్టములను తయారుచేసి నవంబర్, 5, 1957 లో రిజిష్టరు చేయబడింది. (నెం. 21590) ఈ బ్యాంకు యొక్క మాత్రాలు జనరల్ బాడి మీటింగులో అంగీకరించబడి ధృవీకరణకు రిజిష్టరు మేనేజింగ్ కమిటీ ఎదుట వేయబడి, అంగీకరించబడింది. మాజీ కో.ఆ. సొ. సెక్రటరి యగు శ్రీ శాలివాడ్ రావు గారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు మెదక్ యొక్క బ్యాంకు యీ బ్యాంకు యొక్క అధ్వర్యములో ఉంచబడింది ధన సంపద మరియు యితర వివరాలు ఈ క్రింది విదంగా ఉన్నవి.

బక్కొక్కరి షేర్ 185, వసూలు అయిన షేర్స్ డబ్బు 10,69,976, సొసైటీలు 873, అభిశార శాఖాలు 20,00,000, మూడు లక్షలు 3,00,000 ప్రభుత్వము వారి షేర్ యివ్వబడింది. బ్యాంకు ఏరియా మెదక్ జిల్లా మొత్తం, వర్కింగ్ క్యాపిటల్ 70,89583 యీ సంవత్సరము యిచ్చిన అడ్వాన్సు రూపాయల మొత్తం 17,92,818, 24-9-56 న జనరల్ బాడి మీటింగు సమావేశమై బిల్డింగ్ నిర్మాణానికై 20,900 మంజూరి చేయబడింది. కాని యీ మొత్తం చాల నందున మళ్లీ సమావేశము యేర్పాటు అయి 35,000 మంజూరిఅయి బిల్డింగ్ నిర్మించబడింది.

ఇదే బిల్డింగ్‌లో బ్యాంకు అధ్యక్షులగు శ్రీ బి. నారసింహారెడ్డి గారు 1-3-61 న మెదక్ జిల్లా విలేకర్లతో ముచ్చటిస్తూ యీ క్రింది విషయములను వెలిబుచ్చారు.

యీ సంవత్సరములో "షార్టు టర్మ్స్ అప్పులు యిచ్చేందుకై 6,00,000 మంజూరి చేయబడింది. "మీడియం టర్మ్స్" నిమిత్తమై 40,00,000 చేనేత సహకార సంఘాలకై యిచ్చే అప్పు 7,50,000 మంజూరి యివ్వబడింది. 60-61 షార్టు టర్మ్స్ లోన్స్ జూలై 60 నుండి ఫిబ్రవరి 61 దాకా 9,92,600 వ్యవసాయ సంఘాలకు యివ్వబడింది. పాత బకాయాలు 7,61,439 వసూలు చేయబడ్డవి.

వసూలు బకాయిలలో నారాయణ్ ఖేడ్, ఆందోల్, మెదక్ తృప్తికరముగా ఉన్నవి. కాని సంగారెడ్డి, సిద్దిపేటలలోబకాయిలు వసూలు సరిగా కాలేదు, 60-61లో 2,91,600 రూ. చేనేత సహకార సంఘాలకు పంచబడ్డవి. పాత బకాయిలలో 53,884 వసూలు చేయబడ్డవి. 60-61లో మార్కెటింగ్ మరియు యితరత్రా సంఘాలకు 1,00,000 ఎరువులు మరియు ధాన్యముల నిమిత్తమై ఇవ్వబడింది. పాత బకాయిలలో 20,310 రూ. వసూలు చేయబడ్డవి. ఆపెక్స్ బ్యాంకు (ఆంధ్రప్రదేశ్) మెదక్ జిల్లా బ్యాంకుకు 60-61లో 14,99,750రు అప్పు యివ్వబడ్డవి. పాత బకాయిలో యీ బ్యాంకు ఆపెక్స్ బ్యాంక్‌కు 12,92,281 యిచ్చినది.

శ్రీ బి. నరసింహారెడ్డిగారు శ్రీ మాసూద్ హుస్సేన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు శ్రీ సయ్యద్ అలి అకౌంటెంట్ మరియు సెక్రటరీ ఇన్ చార్జి యొక్క పనులు మెచ్చుకుంటూ వాండ్ల పనులతోనే బ్యాంకు అభివృద్ధి స్థితిలో ఉన్నదని చెపుతూ సమావేశం ముగించబడింది.

జిల్లాకు అభివృద్ధి పనులు

మెదక్ జిల్లా కలక్టర్ శ్రీ టి ఎస్. కపూర్ గారు సిద్దిపేట జిల్లాకులోని వేములవాడలో సత్ర యాగము

వేములవాడ, మార్చి 20

కరీంనగరం జిల్లా- సిరిసిల్ల తాలూకా లేములవాడ గ్రామంలో రాజయోగి శ్రీశ్రీ అవధూత దత్తస్వాములవారి ఆధ్వర్యమున 28 మార్చి 1961 నుండి 40 రోజులు సత్రయాగము జరుగును.

ప్రతిరోజు శ్రీ గణపతి స్వాముల వారి అథర్వ శీర్ష ఉపనిషత్ అభిషేక హోమము, మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకము, పంచాక్షరీ జపము, మహారుద్రయాగము, సహస్ర చండీయాగము, శ్రీ చక్ర అవరణార్చన లక్ష కుంకుమార్చన, గాయత్రీ మహాయాగము, నవగ్రహ యజ్ఞము కోటి సంఖ్యాకము, విష్ణు సంబంధమైన హోమములు. జరిపించుటకు యోగి పుంగవులు నిశ్చయించినారు. భక్త బృందమంతయు విచ్చేసి తీర్థప్రసాదములు స్వీకరించి భగవదనుగ్రహమునకు పాత్రులు కావాలని ఒక ప్రకటనలో కోరబడినది.

బంగాళాఖాతంలో హైడ్రోజన్ సల్ఫయిట్ ఉన్నట్లు వెల్లడి

మాస్కో, మార్చి 20

సోవియట్ పరిశోధక నౌక "విత్యజ్" బంగాళాఖాతంలో మూడు పర్యాయాలు తిరిగి పరిశోధనలు జరిపిన సందర్భంలో వాయవ్య దిశలో 100-1,500 మీటర్ల లోతున హైడ్రోజన్ సల్ఫయిట్ నిధులు ఉన్నట్లు కనుగొన్నది.

నౌక మీదఉన్న విజ్ఞాన శాస్త్రవేత్తలు సముద్రపు యెక్కువ లోతుల్లో ఉండే కొత్త రకాల సముద్రపు జంతువులను, చేపలను గూడా కనుగొన్నారు.

రామంచ, హామామాబాద్ గ్రామములలో "డిమాన్‌స్ట్రేషన్ సీడ్ సందర్భములో పర్యటనచేసిరి. శ్రీ బి. కె. వెంటయ్య, డిప్యూటి కలెక్టర్, శ్రీ విశ్వేశ్వర్ రావు తహసీల్ దారు, శ్రీ విష్ణుమూర్తి, బి. డి. ఒ. గార్లు కూడ వెళ్ళారు. శ్రీ రామచంద్ర రావు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ అగ్రికల్చరల్, శ్రీ వలిఉర్ రహమాన్ వి. ఎల్. డబ్ల్యూ (సిద్దిపేట సర్కిల్) శ్రీ హనమంత్ రావు సర్‌పంచ్ విఠలాపూర్, శ్రీ రాఘవరెడ్డి సర్‌పంచ్ రామంచ శ్రీ ఎన్. నరసింహారెడ్డి దేశ్‌ముఖ్ విఠలాపూర్ మొదలగు వారు ఘన స్వాగతమిచ్చారు. మన మెదక్ జిల్లా కలక్టర్ టి. ఎస్. కపూర్ గారు అభివృద్ధి ప్రణాళిక విషయమై వివరీకరించారు. శ్రీ టి. ఎస్. కపూర్ విఠలాపూర్ నుండి గంగాపూర్ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవము చేశారు. యీ స్కీములో కొత్త విధానాన్ని యేర్పాటు చేసి ప్రజలు 50. శాతం మరియు ప్రభుత్వ 50. శాతం నిర్మాణ పెట్టుబడిని విభాగించారు. బి. డి. ఒ మరియు వి.ఎల్. డబ్ల్యూ పనులకు సంతోషించారు.

బేసిక్ ట్రైనింగ్ స్కూలు సీనియర్ విద్యార్థి, విద్యార్థినులు 120 మంది కొలన్‌పాక్, యాదగిరి గుట్ట, భోనగిరి (వరంగల్), నల్లగొండ, నాగార్జునసాగర్ గుండా హైదరాబాదులోని గండిపేట, గోలకొండ, సాలార్ జంగ్ మ్యూజియమ్ 25-3-61 నుండి 1-3-61 దాక పర్యటన చేసి హైదరాబాదు మార్గముగా సిద్దిపేటకు విచ్చేసిరి. శ్రీ బి. ఎన్. రావ్, శ్రీ ఇస్మాయిల్ ఖురేశ్ టీచర్లవెంట వెళ్ళారు. 60-61 జిల్లాపోలీసు ఆఫీసర్లగోష్ఠి శ్రీ సుబ్రహ్మణ్యం సూపరింటెండెంట్ పోలీసుగారి అధ్యక్షతన 9, 10, 11 మార్చి61లలో సంగారెడ్డిలో జరిగెను. హత్యలు, దొంగతనాలు మొదలైనవి గత సంవత్సరముకన్న చాలాతక్కువ అవటమువలన పోలీసు డిపార్టుమెంట్ అభివృద్ధిని ప్రశంసించారు. కేసుల యొక్క ఆచూకీలు సాధ్యమైనంత వరకు సైంటిఫిక్‌గా ఉండవలెనని చెప్పిరి

అబ్‌కారి ఆఫీసర్లగోష్ఠి

మదర్ గారు మొహమ్మిన్ త్రికర్రర్ హుస్సేన్ గారి అధ్యక్షతన 7-3-61న పటన్ చెరువులో జరిగినది. జిల్లా అబ్‌కారి కూడ విచ్చేసిరి. జనాభాలెక్కలు ఉండికూడ వాండ్ల విధులను బకాయలు వసూలు చేయుటలో సక్రమముగా నిర్వర్తించారు. శ్రీ సయ్యద్ మొహమ్మద్ మహదీ అబ్‌కారిమొహమ్మిన్ గారికి మహబూబ్‌నగర్ నుంచి పటన్‌చెరువుకు బదలి అయినందున 13-3-61న డ్యూటీలో చేరారు.

సిద్దిపేట జనాభాలెక్కలు

గత 1951లో చేసిన జనాభాలెక్కలలో గాడిచార్, పల్లి.లింగారెడ్డిపల్లి, మజీరాలు. సిద్దిపేటలో ఉండెను. అప్పుడు జనాభా సంఖ్య 18,901.

కాని పై మజీరాలను 1961సిద్దిపేట జనాభాలెక్కలనుండితీసివేసిరి. జనాభా మొత్తము సంఖ్య 18,729. పురుషులు 9,708 స్త్రీలు 9,021 విద్యాభ్యాస మొనర్చిన పురుషులు 5,210 స్త్రీలు 1,581 విద్యాభ్యాస మొనర్చిన వారి శాతము 36.3.

సిద్దిపేట పురపాలక సంఘము ఎన్నికల పోలింగు తారీఖు 23 ఏప్రిల్ 61 ఫలితములు 27 ఏప్రిల్ 61 నామినేషన్ తారీఖు 20 మార్చి 61 సిద్దిపేటలో 16 స్థానాలు ఏర్పాటు చేయబడ్డవి. (మా.వి)

వ్యవసాయ సమస్యలు-వానిపరిష్కారం

చెకోస్లావాకియానుగూర్చి కొన్నివివరాలు

న్యూఢిల్లీ, మార్చి 20

చెకోస్లావాకియాలో యుద్ధానికి పూర్వం వ్యవసాయంలో పాల్గొంటూ వుండిన జనాభాలో సగంమంది మాత్రమే యీనాడు వ్యవసాయరంగంలో పనిచేస్తున్నారు. మిగిలిన సగం జనాభాపరిశ్రమలలో పనిచేస్తున్నారు; అయినప్పటికీ చెకోస్లావాకియాలో గడచినపదేళ్ళలో వ్యవసాయోత్పత్తి 20.8 శాతం పెరిగింది. ప్రస్తుతం దేశంలో 10,816 సమిష్టి వ్యవసాయ సహకార క్షేత్రాలున్నాయి. వీటిలో సభ్యులుగా 994,000మంది రైతులున్నారు. వీరూ, ప్రభుత్వక్షేత్రాలలోపనిచేస్తున్నవారూ కలసి మొత్తం వ్యవసాయభూమిలో 87.4శాతమూ, మొత్తం సాగుభూమిలో 90.4 శాతమూ సాగుచేస్తున్నారు.

పెద్ద పెద్ద పెట్టుబడులవల్లనూ, సర్వతోముఖ యాంత్రికీకరణవల్లనూ తక్కువమంది పనివాళ్ళతో ఎక్కువ వుత్పత్తి సాధ్యమైంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికాదశలో 140 లక్షల కంటె తక్కువ జనాభాగలిగిన యీ దేశంలో వ్యవసాయంలో 8,000కోట్ల చెకోస్లొవాక్ క్రౌన్లు (2000 కోట్ల రూపాయలు) పెట్టుబడి పెట్టడం జరిగింది. మూడవ పంచవర్ష ప్రణాళికాదశలో (1961-65) వ్యవసాయ క్షేత్రాలన్నిటికీ ప్రత్యక్షసహాయమే 700 కోట్ల క్రౌన్లు, అంటే క్షేత్రం వక్కంటికి 600,000 క్రౌన్లు (అనగా 400,000 రూపాయలు) వుంటుంది. వ్యవసాయంలో యితరరూపాల్లో పెట్టబడే పెట్టుబడికూడా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోకంటే చాల ఎక్కువగా వుంటుంది.

గడచినపదాది వ్యవసాయపంటలు 18శాతమూ. పశుసంబంధ పదార్థాల వుత్పత్తి 38శాతమూ పెరిగాయి, కాని ఎక్కువవుతున్న ప్రజావసరాలను యిది యీదేర్పదని గుర్తించబడింది. ఇటీవల చేసిన ఒకసమీక్షలో వ్యవసాయమంత్రి, మొత్తం జాతీయార్థికాభివృద్ధిలోనూ జీవనవనరూపాల అభివృద్ధిలోనూ వ్యవసాయం వెనుకబడివుందని అన్నారు.

అయితే వ్యవసాయోత్పత్తిని ఎక్కువచేయడానికి ఏమే చర్యలు తీసుకోబడుతున్నాయి?

ప్రథమంగా ప్రస్తుత పంచవర్ష దశలో వ్యవసాయకభూమిని, ప్రధానముగా తక్కువ పంట వచ్చే పచ్చిక బయళ్ళను దున్నడంద్వారా 100,000 నుండి 150,000 హెక్టర్లకు విస్తరింపజేయడం అవసరం.

పైన తెల్పిన పెద్ద పెట్టుబడులతో బాటు తగినన్ని యంత్రాలూ, పరికరాలు సప్లయి చేయబడతాయి; ఆ విధంగా వ్యవసాయంలో పనిచేసే వారికి తలవక్కంటికి సగటున సాంకేతిక సామగ్రి 141 శాతం ఎక్కువవుతుంది.

1958లో ప్రతి వెయ్యి హెక్టర్ల సాగుభూమికి 8 ట్రాక్టర్ల చొప్పున వుండేవి. కాని 1965 నాటికి ప్రతి వెయ్యి హెక్టర్లకూ 15.5 ట్రాక్టర్ల చొప్పునఉంటాయి. ఇతర యంత్రాల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇతర యూరోపియన్ దేశాలలో ప్రతి వెయ్యిహెక్టర్లకూ ఎన్నెన్ని ట్రాక్టర్లన్నాయో యీ సందర్భంలో తెలుసుకోవడం ఆసక్తిజనకంగా వుంటుంది. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ 22.4; డెన్మార్క్ 18.0; హాలెండ్ 14.8; బెల్జియం 10.8; ఫ్రాంస్, 7.4; ఇటలీ 6.1; యుగోస్లావియా 0.7; గ్రీస్ 0.71.

గడిచిన ఏడాది చేకోస్లావాకియాలో సహకార క్షేత్రాలలో సుమారు 6000 హెక్టర్ల సాగుభూమికి ఒక వ్యవసాయ ఇంజినీరు చొప్పున ప్రతి 1300హెక్టర్ల భూమికి ఒక టెక్నీషియన్ చొప్పున వున్నారు. ఇంజినీర్లు, టెక్నీషియన్ల సంఖ్య క్రమముగా ఎక్కువ చేయబడుతుంది. 1970 నాటికి 400-500 హెక్టర్లకు ఒక ఇంజినీరు చొప్పున, 100-150 హెక్టర్ల కొక టెక్నీషియన్ చొప్పునఉంటారు.

వ్యవసాయోత్పత్తిని ఎక్కువచేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. ఉదాహరణకు గత ఏడాది 490,000 హెక్టర్ల భూమిలో జొన్నపంట వేయబడింది. జొన్నపంట వేయబడేభూమి 638,000 హెక్టర్లకు ఎక్కువ చేయబడుతుంది. ఈ ఏడాది దేశమంతటా సగటున హెక్టరుకు 40 క్వింటల్స్ (సుమారు ఎకరానికి 44 మణుగులు) చొప్పున మేలు రకము జొన్నలు పండించడానికి, దీనిని వచ్చే ఏడాది 460 క్వింటల్స్‌కు పెంచడానికి అవసరమైన పరిస్థితులన్నీ ఇప్పుడున్నాయి.

1965 లో దేశం మొత్తం మీద హెక్టరు వక్కంటికి సగటున 27 క్వింటల్స్ గోధుమ, 25 క్వింటల్స్ రై, 26.5 క్వింటల్స్ బార్లీ, 327.4 క్వింటల్స్ పంచదార దుంప, 180 క్వింటల్స్ బంగాళాదుంపలు పండించడానికి ప్లాను వేయబడింది.

సర్వతోముఖ యాంత్రికీకరణతో బాటు, ఎరువుల వినియోగం హెక్టరు వక్కంటికి రాలుబడిని ఎక్కువ చేయడానికి తోడ్పడుతుంది. ప్రస్తుతం హెక్టరు వక్కంటికి 94.3 కిలోగ్రాముల రసాయనిక ఎరువులు వాడకమవుతున్నాయి. 1965 నాటికి యిది 17400 కిలోగ్రాములవుతుంది. ఇతర దేశాల ఎరువుల వాడక మొకసారి చూడండి. ఫ్రాన్సులో 72 కి. గ్రా; బ్రిటన్‌లో 115 కి. గ్రా; డెన్మార్క్ 118 కి.గ్రా; పశ్చిమ జర్మనీ 208 కి.గ్రా; బెల్జియమ్‌లో 319 కిలోగ్రాములు.

బలవర్ధకమైన పశు సంబంధ ఆహార పదార్థాల వాడకాన్ని ఎక్కువచేయడానికై పశు గణాభివృద్ధికి ఎక్కువ ప్రాముఖ్య మివ్వబడుతూంది పశు గణాభివృద్ధివల్ల పంటలకు వుత్తమమైన ఎరువు ఎక్కువగా లభ్యమవుతుంది కూడాను.

కాబట్టి తృతీయ పంచవర్ష ప్రణాళిక పెక్టరు వక్కంటికి 1280 కి.గ్రాల గోధుమ పండించాలనే కాకుండా, 1965 నాటికి హెక్టరు సాగుభూమి వక్కంటికి 579 గుడ్లు కోడిమాంసంతో సహా 178 కి.గ్రా మాంసం, 746 హెక్టర్ల పాలు వుత్పత్తి కావాలని కూడా నిర్దేశిస్తుంది.

రాబోవు అయిదేళ్లలో సాలుకు తలవక్కంటికి వాడకం మాంసం 67.9 కి.గ్రాంలకూ (యుద్ధానికి పూర్వం 32.9 కి.గ్రా; పాలు, 214.8 లిట్టర్లకూ (యుద్ధానికి పూర్వం 164.2 లిట్టర్లు) పంచదార 38.7 కి.గ్రాములకూ (యుద్ధానికి పూర్వం 23.8 కి.గ్రా), పళ్ళు 62.2 కి.గ్రాలకూ (యుద్ధానికి పూర్వం 46.0 కి.గ్రాం) పెరుగుతుందని అంచనా వేయబడింది.

ఈ విధంగా చెకోస్లావాకియా తన తృతీయ పంచవర్ష ప్రణాళికలోని వ్యవసాయోత్పత్తి లక్ష్యాలను రాబోవు నాలుగేళ్లలోనే సాధించడానికి ప్రయత్నిస్తూంది. ఈ దశలో దాని వ్యవసాయోత్పత్తి సగటున అయిదు శాతం పెరుగుతుంది. ఇది పశ్చిమ యూరోపియన్ దేశాలలో కంటె ఎక్కువ; అక్కడ వార్షిక పెరుగుదల రేటు 3 శాతం మాత్రమే; యీ పెరుగుదలకూడా స్తంభించిపోయేటట్టు కనిపిస్తూంది.

గుండమాల్ పంచాయతి సర్పంచ్‌గా శ్రీ గోపాల్ రావు ఎన్నిక

కోడంగల్, మార్చి 20

మార్చి 4న గుండమాల్ గ్రామ పంచాయతి సర్‌పంచ్ మరియు ఉపసర్‌పంచ్ ఎన్నికలకయి శ్రీ బాల్‌కిషన్ రావు తహశీల్‌దార్ (కోడంగల్ తాలూకా జిల్లా మహబూబ్ నగరం) అధ్యక్షతన పంచాయతిసభ్యుల సమావేశము జరిగెను. ఇందులో శ్రీ గోపాల్ రావు సర్‌పంచ్‌గా మరియు శ్రీ ముత్యంరెడ్డి ఉపసర్‌పంచ్‌గను ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి".

మార్చి 18న గ్రామ పంచాయతి మొదటి సమావేశము శ్రీ గోపాల్ రావుగారి అధ్యక్షతన జరిగెను. ఎజండాలో వ్రాయబడిన అంశములపై చర్చజరిగి యీ పంచాయతిలో నూతనముగ చేర్చబడిన కొమ్మూరు అవాయెపల్లి గ్రామాదులలో వృత్తి మరియు ఇండ్లపన్ను విధింపబడినది. బడ్జెటు 1961-62 తయ్యారు పరుచు అధికారం సర్‌పంచ్ గారికి ఒప్పగిరి, అంత్యమున భారత దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గోవింద వల్లభపంత్‌గారి మృతిపట్ల అధ్యక్షపీఠముచే సంతాప తీర్మానము ప్రతిపాదించబడెను. సభ్యులందరు రెండు నిమిషాలు లేచినిలబడి తీవ్ర సంతాపము వెలిబుచ్చిరి.

మార్చి 18న జూనియర్ బేసిక్ మిడిల్ స్కూలు గుండమాల్ విద్యార్థులు- శ్రీ శేషావతారం హెడ్మాస్టర్ మరియు అతనికి అనుచరులగు శ్రీ చుక్కారెడ్డి హేమరెడ్డిగార్ల వక్ర విధానములు మరియు నింకుశత్వము వలన వేసారి బడిపిల్లలు సంపూర్ణ హర్తాళ్ జరిపినారు. బాలురు పాఠశాలనుండి పై ముగ్గురుఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్ చేయువరకు పాఠశాలకు వెళ్ళదలచుకోలేదని తెలియుచున్నది.

...—

పొట్టి శ్రీరాములు జయంతి

అమరజీవి పొట్టి శ్రీ రాములు 60వ జయంత్యుత్సవము మార్చి 16 న వినోబా రాత్రి పాఠశాలలో జరుపబడింది. ఉత్సవమునకు శ్రీ ఎమ్. నరసింహులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అజీజ్ బుందే అలీషా, తదితరులు పొట్టి శ్రీరాములు ఆంధ్రులకై చేసిన త్యాగనిరతిని ప్రస్తుతించారు. శ్రీ తులసీదాసు ధన్యవాదాలతో ఉత్సవము సమాప్తమైంది.

ఆగ్నేయ ఆసియాలో మరోసైనిక కూటమి

యేర్పాటుకు ప్రయత్నాలు:- "ప్రవ్దా" విమర్శ

మాస్కో, మార్చి 20

ఆసియాలోని శాంతి శత్రువులు "ఆసియాన్" (ఎసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ యేషియన్ స్టేట్స్) అనే పేరుతో మరొక సైనిక కూటమిని స్థాపించటానికి జరుపుతున్న ప్రయత్నాలను విమర్శిస్తూ "ప్రవ్దా" నేడొక వ్యాసాన్ని ప్రకటించింది.

ఇప్పటికే "సియాటో" సైనిక కూటమి పనిచేస్తున్న ఆగ్నేయ ఆసియాలో మరొక సైనిక కూటమి స్థాపనకు ప్రయత్నాలు జరగటం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదని "ప్రవ్దా" ఆ వ్యాసంలో వ్రాసింది. 1959 జనవరిలోనే ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు గ్రాసియా, మలయా ప్రధాని రహమాన్ కలసి దీనికి పథకాన్ని తయారు చేశారు. ఆగ్నేయ ఆసియా దేశాల మధ్య సహకారం కోసం అంటూ యీ ప్రాంతంలో ఆర్థిక, సాంస్కృతిక సంఘం అనబడే దానినొకదానిని నెలకొల్పటానికి వీరు ప్రతిపాదించారు. ఈ సహకారానికి ప్రాతిపదికగా యీ కొత్త సైనిక కూటమి స్థాపనకు ప్రయత్నిస్తున్నవారు కమ్యూనిస్టు వ్యతిరేకతను తీసుకొంటున్నారు. "కమ్యూనిస్టు ప్రమాదం" అన్న దుష్ట ప్రచారం వలనను అట్టిపెట్టుకొని, రాజ్యాల స్వాతంత్ర్యాన్ని బలహీనపర్చటానికి సామ్రాజ్యవాదులకు ఉపయోగపడుతుందే గాని మరేమీకాదని ఆగ్నేయ ఆసియా దేశాలకు బాగా తెలుసు. ఉదాహరణకు "సియాటో" సైనిక కూటమి యీ విషయాన్నే స్పష్టం చేసింది.

స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్న దేశాలను ఆదురాక్రమణ కూటమిలోకి లాగటానికి "సియాటో" నాయకులు యెలా ప్రయత్నిస్తున్నారో అందరికీ తెలుసు. కాని అది సాధ్యంకాక పోయేటప్పటికి వారు మరొక పేరుతో ఇంకొక సైనిక కూటమిని యేర్పరచటానికి పన్నాగం పన్నుతున్నారు. ఈ విషయాన్ని ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు గ్రేషియన్ స్పష్టంగా చెప్పనే చెప్పాడు.

ఆగ్నేయ ఆసియాలో కొత్త సైనిక కూటమిని స్థాపించటాన్ని ఆసియాలోని కొన్ని దేశాలు విమర్శిస్తున్నాయంటే అవి అలాయెందుకు చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చును. ఈ కూటమివల్ల వలస పెత్తందార్లకు మాత్రమే లాభం ఉంటుందని భారత దేశం, ఇండోనీషియా, బర్మా, కంబోడియా, తదితర తటస్థదేశాల్లోని ప్రజలకు బాగా తెలుసు.

ఈ పరిస్థితుల్లో కొత్త ఆగ్నేయ ఆసియా కూటమి స్థాపనకు ప్రయత్నాలు జరుపుతున్నవారు తమ యెత్తుగడలను మార్చుకొనవలసి వస్తున్నది. అందువల్ల వారు యీ కూటమికి రాజకీయాలతో యెలాంటి సంబంధమూ ఉండదనీ, ఈ ప్రాంతంలోని దేశాలమధ్య మైత్రినీ సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలనూ పెంపొంద జేయటానికి మాత్రమే యిది ఉద్దేశింపబడుతున్నదని ప్రచారం చేయటానికి గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

ఆసియా దేశాల మధ్య నిజమైన సహకారానికీ, మంచి పొరుగు సంబంధాలకూ ఆటంకాలను కల్పిస్తున్నవి "సియాటో" లాంటి సైనిక కూటములేనని ఆగ్నేయ ఆసియా ప్రజలు యేనాడో గ్రహించారు. అందువల్ల సామ్రాజ్య వాదులు "సియాటో" చర్యలను యే రూపంలో విస్తరింపజేయాలనుకొన్నా అవి విఫలం కాక మానవు అని "ప్రవ్దా" వ్రాసింది.

...

జర్మన్ రిపబ్లికులో 16 వేల మందికి క్షమాభిక్ష

బెర్లిన్, మార్చి 20

జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌లో పెద్దపెట్టున ప్రకటింపబడిన క్షమాభిక్ష ఫలితంగా 16,000మంది ఖైదీలు వారి శిక్ష పూర్తికాకముందే విడుదల చేయబడ్డారు. ఈ విషయం మార్పు ఓర్పునీలో ఫిబ్రవరి 7వ తేదీన ప్రకటింపబడ్డది వ